

హైదరాబాద్ టైమ్స్

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 278 శుక్రవారం 13 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

తెలంగాణ రైతులకు తెలుగులోనే ఏఐ వ్యవసాయ సలహాలు



రాష్ట్రంలోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇక తెలుగులోనే ఏఐ ఆధారిత వ్యవసాయ సలహాలను వారికి ఇవ్వనుంది. అందుకోసం తెలంగాణలో భారత్ విస్తార్ సేవల అమలుకు వ్యవసాయ శాఖ, ఎన్ఐఎస్‌జీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీంతో రైతు ముంగిటకే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తీసుకెళ్తామని అన్నారు. – మిగతా2లో

ఇక నుంచి వర్మప్రమ్ హోమ్ కాదు..
వర్మప్రమ్ తమ్మిడికుంట



అమెరికాలో ఉద్యోగ ఆధారిత వీసా పొడిగింపు నిబంధనల మార్పు ప్రతిపాదన

ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న మిషిగన్ యూనివర్సిటీ

హెచ్-1బీ, ఎల్-1 వీసాదారులలో అనిశ్చితి పెరుగుతుందని ఆందోళన

అధికారులకు లభించనున్న ప్రతి దరఖాస్తును కొత్తగా సమీక్షించే అధికారం



ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్‌ను తొలగించేందుకు సిద్ధమైన బోర్డ్

చైనా గూఢచారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళతో వివాహేతర సంబంధం

సంస్థలోని మరో ఉన్నతాధికారితోనూ ఎఫైర్ ఉన్నట్లు కథనాలు

భారీగా పతనమైన ఎన్విడియా షేర్లు, లక్షల కోట్ల మార్కెట్ విలువ ఆవిరి





హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న అక్రమ అండాల విక్రయ దందా బట్టబయలు

దేశవ్యాప్తంగా పేద మహిళలను లక్ష్యంగా చేసుకున్న ముఠా

రూ.30,000 నుంచి రూ.50,000 ఆశ చూపి అండాల సేకరణ

8 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, 43 మంది మహిళలకు విముక్తి

ఇంటికి వెళ్లలేక సంరక్షణ కేంద్రంలో బాధితుల ఆవేదన

కొత్తగా వచ్చిన గ్రీన్ ఎస్ఎమ్ క్యాబ్ సర్వీసుల పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్

గతంలో జియో తరహాలోనే మార్కెట్‌ను గుత్తాధిపత్యం చేసేందుకు సంస్థ ప్రయత్నిస్తోందని ఆరోపణ

రాష్ట్రంలో సుమారు 6 లక్షల మంది ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఉపాధి ప్రమాదంలో పడుతుందని ఆందోళన



సోనియా గాంధీ జీవితం పై సినిమా.. నిర్మాతలుగా కాంగ్రెస్ కార్యకర్తలు



సోనియా ఆత్మకథ 'బిలాంగింగ్' ఆధారంగా చిత్రం

సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో షూటింగ్ ప్రారంభం

ప్రధాని పదవిని వదులుకోవడం చారిత్రకమని కొనియాడిన జగ్గారెడ్డి

తెలంగాణలో 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీలు..

హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్



తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖలో భారీ స్థాయిలో ప్రక్షాళన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. కీలక పోస్టుల్లో కొత్త అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇక నుంచి వర్క్ ఫ్రమ్ హోమ్ కాదు.. వర్క్ ఫ్రమ్ తమ్మిడికుంట

"నిన్నటి వరకు అందరూ శిల్పారామం గురించే మాట్లాడుకున్నారు.. కానీ ఇవాళ్టి నుంచి తమ్మిడి కుంట గురించే మాట్లాడుకుంటారు. ఇకపై ఐటీ ఉద్యోగులు 'వర్క్ ఫ్రమ్ హోమ్' కాదు.. 'వర్క్ ఫ్రమ్ తమ్మిడికుంట' అంటారు" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నగరంలో ఆధునికీకరించిన తమ్మిడికుంట చెరువును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొంతమందికి తాత్కాలికంగా నష్టం జరిగినా, రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును అందించాలన్న లక్ష్యంతోనే తమ్మిడికుంటను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఆక్రమణలకు గురై కేవలం 14 ఎకరాలకు కుచించుకుపోయిన ఈ చెరువును, ఇప్పుడు 30 ఎకరాల విస్తీర్ణానికి పెంచినట్లు వివరించారు.

చెరువుల ఆక్రమణలతోనే కాలనీలు జలమయం

హైదరాబాద్ నగరం అంటేనే 'రాక్స్ అండ్ లేక్స్ సిటీ' అని సీఎం గుర్తుచేశారు. గతంలో నగరంలో 1372 చెరువులు ఉండేవని, కానీ వివిధ కారణాలు, ఆక్రమణల వల్ల దాదాపు 50 శాతం చెరువులు కనుమరుగైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులను కబ్జా చేయడం వల్లే కొద్దిపాటి వర్షం పడినా రోడ్లపైకి నీళ్లు రావడం, కాలనీలు చెరువులను తలపించడం జరుగుతోందని.. ఈ దుస్థితిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. వందేళ్ల క్రితమే మూసీ వరదల నుంచి నగరాన్ని రక్షించడానికి నిజాం పాలకులు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను నిర్మించారని, ముచుకుందా నది.. మూసా, ఈసా సంగమంతో మూసీగా రూపాంతరం చెంది నదీ నాగరికతకు కేంద్రంగా మారిందని గుర్తుచేశారు.

మూసీ ప్రక్షాళన ఆగదు.. బాధితులకు అండగా ఉంటాం

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మూసీ తీవ్రంగా కలుషితమైందని, ఆ విషపు నీటి ప్రభావంతో నల్లగొండ జిల్లా ప్రజలు దశాబ్దాలుగా తీవ్ర అనారోగ్యాలతో శిక్ష అనుభవిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మూసీ పునరుజ్జీవనం చేపట్టాలని సంకల్పించామని చెప్పారు. "మూసీకి కావాల్సింది కేవలం బాహ్య సుందరీకరణ కాదు.. దానికి పూర్తిస్థాయి పునరుజ్జీవం కల్పించడమే మా లక్ష్యం. ఈ ప్రక్రియలో ఏ ఒక్కరికీ అన్యాయం లేదా నష్టం జరగకుండా ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకుంటుంది. ఎన్నికలప్పుడే రాజకీయాలు మాట్లాడాలని, నగరాభివృద్ధి కోసం అన్ని పక్షాలూ రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

'లేక్ ఎకానమీ' అభివృద్ధికి పెద్దపీట

నగరంలోని చెరువులను కాపాడుకుంటూనే వాటి చుట్టూ 'లేక్ ఎకానమీ'ని ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ్మిడికుంట ప్రాంగణంలో ప్రజలకు పూర్తి భద్రత ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే చెరువు ఆవరణలో ఒక జమ్మి చెట్టును నాటాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించారు. అలా చేస్తే దసరా వంటి సంప్రదాయ వేడుకలకు చెరువులు కేంద్ర బిందువులుగా మారి, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణలో 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీలు.. హైదరాబాద్ సీపీగా మహేశ్ భగవత్

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖలో భారీ స్థాయిలో ప్రక్షాళన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. కీలక పోస్టుల్లో కొత్త అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు హైదరాబాద్ సీపీగా బాధ్యతలు నిర్వహించిన వీసీ సజ్జనార్‌ను తెలంగాణ ఫైర్ సర్వీసెస్ డీజీగా బదిలీ చేసింది. అలాగే జైళ్ల శాఖ డీజీగా స్వాతి లక్రా, మహిళా భద్రత, షీ టీమ్స్, భరోసా విభాగాల డీజీగా సౌమ్య మిశ్రాకు బాధ్యతలు అప్పగించింది. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీగా చారు సిన్హాను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒకేసారి ఇంతమంది కీలక అధికారులకు స్థానచలనం కల్పించడంతో పోలీస్ శాఖలో ఈ బదిలీలు చర్చనీయాంశంగా మారాయి. ఇక ఇతర కీలక విభాగాల్లోనూ ప్రభుత్వం మార్పులు చేపట్టింది. టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా అనిల్ కుమార్‌కు బాధ్యతలు అప్పగించగా, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్‌ను నియమించింది. సివిల్ సప్లైస్ కమిషనర్‌గా నాగిరెడ్డికి పోస్టింగ్ ఇచ్చింది. అదనపు డీజీపీ (లా అండ్ ఆర్డర్)గా ఆకున్ సబర్వాల్‌ను నియమించగా, తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ విభాగం బాధ్యతలను బ్టీఫెన్ రవీంద్రకు అప్పగించింది. మల్టీ జోన్-1 ఐజీగా కార్తికేయను నియమించింది. మరోవైపు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా జోయల్ డేవిస్‌కు అదనపు బాధ్యతలు కేటాయించింది. మొత్తం 21మంది ఐపీఎస్ అధికారులకు సంబంధించి బదిలీలు, కొత్త పోస్టింగ్స్‌పై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పులతో రాష్ట్ర పోలీస్ యంత్రాంగంలో కీలక విభాగాల పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే బదిలీ ఉత్తర్వుల్లోని పూర్తి వివరాలు, బాధ్యతల స్వీకరణపై అధికారిక ప్రకటనలను అనుసరించాల్సి ఉంటుంది.

కొత్తగా వచ్చిన గ్రీన్ ఎస్ఎమ్ క్యాబ్ సర్వీసుల పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్

హైదరాబాద్‌లో కొత్తగా కార్యకలాపాలు ప్రారంభించిన 'గ్రీన్ ఎస్ఎమ్' ఎలక్ట్రిక్ క్యాబ్ సంస్థ తీరుపై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఒక కంపెనీ తన వ్యాపార విస్తరణ కోసం స్థానిక ఆటో, క్యాబ్ డ్రైవర్ల పొట్ట కొట్టాలని చూస్తోందని ఆరోపించారు. గ్రీన్ ఎస్ఎమ్ వ్యాపార వ్యూహాన్ని గతంలో టెలికాం రంగంలో జియో ప్రవేశంతో ఆయన పోల్చారు. "2016లో జియో అనే కంపెనీ ఫ్రీ డేటా, ఫ్రీ కాల్స్ అనే ఆఫర్‌తో ప్రజల ముందుకొచ్చింది. ఫ్రీ ఆఫర్‌తో జియో రాగానే ఎయిర్‌సెల్, టాటా డొకోమో, రిలయన్స్ టెలికమ్యూనికేషన్స్ వంటి కంపెనీలు కనుమరుగయ్యాయి. వొడాఫోన్, ఐడియా కలిసిపోయాయి. పోటీదారులంతా లేకుండా పోయాక లక్షల మంది కస్టమర్లు వచ్చాక జియో రేట్లు పెంచడం మొదలుపెట్టింది. ఇప్పుడు గ్రీన్ ఎస్ఎమ్ అనే కంపెనీ కూడా సరిగ్గా అదే చేయబోతోంది" అని పేర్కొన్నారు. ప్రస్తుతం కిలోమీటరుకు రూ.8 అంటూ తక్కువ ధరలతో కస్టమర్లను ఆకర్షిస్తున్నారని ఆయన చెప్పారు. "ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లంతా మీ ఆటోలు, క్యాబ్‌లు బంద్ చేసుకోండి.. మీ ర్యాపిడోలు ఆపేసి మా దగ్గరకు వచ్చి జీతానికి డ్రైవర్లుగా చేరండి అని గ్రీన్ ఎస్ఎమ్ పరోక్షంగా చెబుతోంది" అని విమర్శించారు. ఈ పరిణామాల వల్ల రాష్ట్రంలోని సుమారు 6 లక్షల మంది డ్రైవర్ల జీవనోపాధి ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక డ్రైవర్ల ఉపాధి దెబ్బతింటుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్లు చోద్యం చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు.

సోనియా గాంధీ జీవితం పై సినిమా.. నిర్మాతలుగా కాంగ్రెస్ కార్యకర్తలు

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరించనున్నట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన ప్రకటన చేశారు. సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సినిమాకు సంగారెడ్డి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే నిర్మాతలుగా వ్యవహరిస్తారని చెప్పడం విశేషం. బుధవారం సంగారెడ్డిలో తన కుమారుడి వివాహ వేడుకకు సంబంధించి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశంలో జగ్గారెడ్డి ఈ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. సోనియా గాంధీ జీవితంలోని త్యాగాలు, కష్టాలు, రాజకీయ ప్రయాణాన్ని ప్రజలకు తెలియజేయాలన్నదే తన లక్ష్యమని ఆయన అన్నారు. "ఇందిరాగాంధీ కోడలిగా, రాజీవ్ గాంధీ భార్యగా, రాహుల్, ప్రియాంకల తల్లిగా ఆమె ప్రయాణాన్ని సినిమాలో చూపిస్తాం. ఆమెది విజయవంతమైన రాజకీయ జీవితం" అని జగ్గారెడ్డి వివరించారు. ప్రధాని పదవిని చేపట్టే అవకాశం మూడుసార్లు వచ్చినా సోనియా గాంధీ దాన్ని తృణప్రాయంగా వదులుకున్నారని, అది ఒక చారిత్రక ఘట్టమని జగ్గారెడ్డి కొనియాడారు. భర్త మరణానంతరం పీవీ నరసింహారావును, యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్‌ను ప్రధానులను చేసిన ఆమె నిస్వార్థ రాజకీయానికి ఇది నిదర్శనమని అన్నారు. "సముద్రమంత లోతైన కాంగ్రెస్ రాజకీయ వ్యవస్థను పూర్తిగా అధ్యయనం చేసిన గొప్ప నాయకురాలు సోనియా. ప్రధాని కుర్చీపై ఆమెకు ఎలాంటి వ్యామోహం లేదు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నదే ఆమె కోరిక" అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఈ సినిమా నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 50 మందితో ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు, దానికి గాంధీభవన్ పీఆర్వో హరిప్రసాద్ పర్యవేక్షకులుగా ఉంటారని తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా క్లాప్ కొట్టించి షూటింగ్ ప్రారంభిస్తామని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. పార్టీ నాయకులంతా ఈ బృహత్కార్యానికి ఆర్థికంగా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న అక్రమ అండాల విక్రయ దందా బట్టబయలు

తండ్రి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆపసోపాలు పడుతున్న ఆ యువతికి డబ్బు అత్యవసరమైంది. అదే ఆమె పాలిట శాపంగా మారింది. అక్రమార్కుల చేతిలో చిక్కి, ఆరోగ్యాన్ని పణంగా పెట్టాల్సిన దుస్థితికి చేరింది. హైదరాబాద్ మహానగరం కేంద్రంగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న అక్రమ అండాల (ఊసైట్స్) విక్రయ దందాలో ఇది ఒక కన్నీటి గాథ మాత్రమే. పేదరికాన్ని పెట్టుబడిగా, నిస్సహాయతను ఆసరాగా చేసుకుని వందలాది మంది యువతుల జీవితాలతో చెలగాటమాడుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు రట్టు చేశారు. ఈ దందా వెనుక విస్తుపోయే నిజాలు, హృదయవిదారక గాథలు వెలుగులోకి వచ్చాయి.పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు.. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. బేగంపేట, ఎర్రగడ్డ, సరూర్‌నగర్ వంటి ప్రాంతాల్లోని హాస్టళ్లు, విల్లాలపై మెరుపుదాడులు చేసి, వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది బాధితులకు విముక్తి కల్పించారు. ఈ రాకెట్ వెనుక కీలక సూత్రధారులుగా భావిస్తున్న 8 మందిని అరెస్టు చేశారు. రెండేళ్లుగా ఈ దందా యథేచ్ఛగా సాగుతున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

పేదరికమే పెట్టుబడి..

ఢిల్లీ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్ వంటి రాష్ట్రాల్లోని నిరుపేద కుటుంబాలే ఈ ముఠా లక్ష్యం. ఏజెంట్ల ద్వారా అప్పుల ఊబిలో కూరుకు పోయిన, కుటుంబ పోషణ భారమైన యువతులను గుర్తిస్తారు. రూ.30,000 నుంచి రూ.50,000 వరకు డబ్బు ఆశ చూపి, హైదరాబాద్‌కు రప్పిస్తారు. ఇక్కడ వారిని రహస్యంగా ఏర్పాటు చేసిన వసతి గృహాల్లో ఉంచి, బలవంతంగా హార్మోన్ ఇంజెక్షన్లు ఇస్తారు. అండాల సంఖ్య పెరిగాక, వాటిని సేకరించి నగరంలోని పలు ఐవీఎఫ్ కేంద్రాలకు అక్రమంగా విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవహారంలో నగరానికి చెందిన 23 ఐవీఎఫ్ కేంద్రాలపై పోలీసులు నిఘా పెట్టారు.

కన్నీళ్లు పెట్టించే బాధితుల గాథలు

పోలీసులు రక్షించిన బాధితుల కథలు వింటే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు. కోల్‌కతాకు చెందిన 25 ఏళ్ల యువతి కథ అందరినీ కలచివేస్తోంది. "మా నాన్నకు కిడ్నీ మార్పిడి కోసం రూ.3.5 లక్షలు అప్పు చేశాం. అప్పు ఇచ్చిన వాళ్లు ఇంటి మీదకు వస్తుండటంతో తట్టుకోలేకపోయాం. ఆ సమయంలో ఒక ఏజెంట్ పరిచయమై, రూ.50,000 ఇస్తానని, హైదరాబాద్ వస్తే చాలని చెప్పాడు. అండాలు అమ్మడం చట్టవిరుద్ధమని నాకు తెలియదు. నాన్నను బతికించు కోవడానికే ఈ నరకానికి వచ్చాను" అంటూ ఆమె కన్నీటి పర్యంతమైంది. మరో మహిళ.. భర్త ప్రమాదంలో మంచాన పడటంతో, అతడి చికిత్స ఖర్చుల కోసం ఈ దారి తొక్కింది. క్యాటరింగ్ ఉద్యోగం అని చెప్పి మరికొందరిని మోసగించి ఇక్కడికి తీసుకొచ్చారు.

తెలంగాణ రైతులకు తెలుగులోనే ఏఐ వ్యవసాయ సలహాలు

రాష్ట్రంలోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇక తెలుగులోనే ఏఐ ఆధారిత వ్యవసాయ సలహాలను వారికి ఇవ్వనుంది. అందుకోసం తెలంగాణలో భారత్ విస్తార్ సేవల అమలుకు వ్యవసాయ శాఖ, ఎన్ఐఎస్‌జీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీంతో రైతు ముంగిటకే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తీసుకెళ్తామని అన్నారు. ఏఐతో ముందుగానే పంట సమస్యల గుర్తింపు.. తద్వారా నష్టాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సాంకేతికతతో వ్యవసాయ రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులకు ఆరు కీలక వ్యవసాయ సేవలు.. ఒకే డిజిటల్ వేదికపైకి వస్తాయని వివరించారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సాగు వ్యయం తగ్గించి.. దిగుబడులు, రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతుల ప్రశ్నలకు ఏఐ వాయిస్ అసిస్టెంట్ 'భారతి' ద్వారా సమాధానాలు ఇస్తుందని తెలిపారు. పంటల సాగు, వాతావరణం, చీడ పీడలు, నేల ఆరోగ్యంపై శాస్త్రీయ సూచనలు కూడా ఇస్తుందని వివరించారు. ఎరువుల వినియోగం, మార్కెట్ ధరలు, ప్రభుత్వ పథకాల వివరాలు కూడా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. 155261 హెల్ప్ లైన్ ద్వారా వాయిస్ బాట్ సేవలు ఇప్పటికే అందుబాటులో వచ్చాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు. 15 నుంచి 21 రోజుల్లో తెలుగు వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. 45 నుంచి 60 రోజుల్లో వాట్సాప్ చాట్ బాట్ సేవలు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. సాధారణ ఫోన్ వినియోగించే రైతులకు కూడా వాయిస్ కాల్ ద్వారా సేవలు అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. నాలుగు దశల్లో భారత్ విస్తార్ సేవల విస్తరణకు కార్యాచరణ రూపొందించామని అన్నారు. తెలంగాణ పంటలు, స్థానిక వాతావరణం, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమాచారం అనుసంధానం చేస్తామని వివరించారు.

అమెరికాలో ఉద్యోగ ఆధారిత వీసా పొడిగింపు నిబంధనల మార్పు ప్రతిపాదన

అమెరికాలో ఉద్యోగ ఆధారిత వీసాల పొడిగింపు ప్రక్రియను మరింత సంక్లిష్టం చేసేలా అక్కడి ప్రభుత్వం ప్రతిపాదించిన నిబంధనల మార్పుపై మిషిగన్ యూనివర్సిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మార్పు వల్ల దరఖాస్తుదారులలో అనవసరమైన అనిశ్చితి పెరిగి,వారిపై భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్)ని కోరింది.

ఏమిటీ కొత్త ప్రతిపాదన?

ప్రస్తుత నిబంధనల ప్రకారం, ఒకే యజమాని, ఒకే ఉద్యోగికి సంబంధించిన వీసా పొడిగింపు దరఖాస్తును పరిశీలించేటప్పుడు, గతంలో ఇచ్చిన ఆమోదాన్నే యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) అధికారులు ప్రామాణికంగా తీసుకుంటారు. పాత దరఖాస్తులోని వాస్తవాలు, పరిస్థితులలో ఎలాంటి మార్పు లేనంత వరకు ఈ వెసులుబాటు ఉంటుంది. అయితే, అక్టోబర్ 14న డీహెచ్ఎస్ ప్రతిపాదించిన కొత్త మార్పు ప్రకారం, ఈ 'వెసులుబాటు'ను తొలగించాలని చూస్తున్నారు. దీనివల్ల ప్రతి పొడిగింపు దరఖాస్తును అధికారులు మొదటి నుంచి కొత్తగా సమీక్షించే అవకాశం ఉంటుంది. గతంలో ఆమోదం తెలిపినప్పటికీ, ఇప్పుడు భిన్నమైన నిర్ణయం తీసుకోవచ్చు.

మిచిగన్ యూనివర్సిటీ అభ్యంతరాలు

ఈ మార్పు వల్ల వీసా పొడిగింపు కోసం ఎదురుచూస్తున్న వారిలో తీవ్ర గందరగోళం, అనిశ్చితి నెలకొంటాయని మిషిగన్ యూనివర్సిటీ ఆందోళన వ్యక్తం చేసింది. యూఎస్‌సీఐఎస్ అధికారులు గత నిర్ణయానికి ఎందుకు కట్టుబడలేదో వివరించాల్సిన అవసరం లేకుండానే దరఖాస్తును తిరస్కరించే ప్రమాదం ఉందని హెచ్చరించింది.దీనివల్ల దరఖాస్తుదారులపై, యజమానులపై పరిపాలనా భారం పెరుగుతుందని తన అభిప్రాయాన్ని రాతపూర్వకంగా తెలియజేసింది. దరఖాస్తుల పూర్తిస్థాయి సమీక్షకు తాము వ్యతిరేకం కాదని, అయితే పొరపాటున ఆమోదం పొందిన దరఖాస్తులను సరిదిద్దే అధికారం యూఎస్‌సీఐఎస్‌కు ఇప్పటికే ఉందని, అందువల్ల ఈ కొత్త నిబంధన అనవసరమని స్పష్టం చేసింది.

ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్‌ను తొలగించేందుకు సిద్ధమైన బోర్డ్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చిప్‌ల తయారీలో ప్రపంచాన్ని శాసిస్తున్న టెక్ దిగ్గజం ఎన్విడియాలో తీవ్ర సంక్షోభం నెలకొంది. సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ జెన్సన్ హువాంగ్‌ను పదవి నుంచి తొలగించేందుకు కంపెనీ బోర్డు సిద్ధమవుతున్నట్లు 'వాల్ స్ట్రీట్ జర్నల్' సంచలన కథనాన్ని ప్రచురించింది. చైనాకు చెందిన ఓ మహిళా వ్యాపారవేత్తతో ఆయనకు వివాహేతర సంబంధం ఉండటం, ఆమె చైనా గూఢచారి అనే ఆరోపణలు రావడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిణామాలతో కంపెనీ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి. హువాంగ్ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకునేందుకు బోర్డు సమావేశం కానుందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపినట్లు జర్నల్ పేర్కొంది. అమెరికా నిఘా వర్గాల ప్రకారం హువాంగ్‌తో సంబంధం ఉన్న ఆలిస్ హువాంగ్ (హువాంగ్ లే) అనే చైనా పౌరురాలు, చైనా మినిస్ట్రీ ఆఫ్ స్టేట్ సెక్యూరిటీకి గూఢచారిగా పనిచేస్తున్నట్లు బలమైన అనుమానాలున్నాయి. ఎన్విడియాకు ప్రధాన కస్టమర్ అయిన సింగపూర్ ఆధారిత 'మెగాస్పీడ్' కంపెనీలో ఆమె గతంలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు. అమెరికా ఎగుమతి ఆంక్షలను దాటవేసి చైనాకు ఎన్విడియా చిప్‌లను సరఫరా చేసేందుకు ఈ కంపెనీ ప్రయత్నించిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇదిలా ఉండగా.. హువాంగ్‌కు తన కింద పనిచేసే ఎన్విడియా హెల్త్‌కేర్ వైస్ ప్రెసిడెంట్ కింబర్లీ పావెల్‌తో కూడా వివాహేతర సంబంధం ఉందని 'ది న్యూయార్క్ టైమ్స్' మరో కథనాన్ని వెలువరించింది. ఈ ఆరోపణల నేపథ్యంలో 40 ఏళ్ల తన వైవాహిక జీవితంలో ద్రోహానికి పాల్పడ్డానని, తన కుటుంబంపై దీని ప్రభావం పడినందుకు క్షమించాలని ఆదివారం నాడు హువాంగ్ ఉద్యోగులకు పంపిన మెమోలో అంగీకరించారు.

సంపాదకీయం

పెట్టుబడుల స్వర్గధామంగా రాష్ట్రం



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్, మంత్రి నారా లోకేశ్ అనుసరిస్తున్న 'మై' వ్యూహం ద్వారా అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రానికి తరలిరావడంతో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల స్వర్గధామంగా మారనుంది. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సీఐఐ సదస్సు పెట్టుబడుల జాతరగా జరగనుంది. రూ.11లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు 160కి పైగా సంస్థలు ఈ సదస్సులో ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనున్నాయి. వీటి ద్వారా సుమారు రెండున్నర లక్షలమందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. దీనంతటి వెనుకా యువనేత నారా లోకేశ్ కృషి ఎంతో ఉంది. 2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 2026 అక్టోబర్ నాటికి రూ.22.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు 714 ఎంఓయూలను వివిధ సంస్థలు ఒప్పందం కుదుర్చుకోవడంతోనే రాష్ట్ర దశ పూర్తిగా మారిపోయింది. వాటిలో 526 ప్రాజెక్టులకు భూ కేటాయింపులు పూర్తి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే! ముఖ్యంగా లోకేశ్ చూపిన చొరవ వల్లే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక సంస్థల చూపు ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లిందనడంలో సందేహం లేదు.లోకేశ్ కేవలం రాష్ట్రానికి పరిమితం కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతున్నారు. ఆయన కృషి వల్ల ప్రపంచ స్థాయి ఇన్వెస్టర్లకు మన రాష్ట్రంపై గట్టి నమ్మకం ఏర్పడింది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో లోకేశ్ పర్యటించి అక్కడి దిగ్గజ కంపెనీలతో మాట్లాడారు. ఫలితంగానే కాగ్నిజెంట్, డేటా సెంటర్లు వంటివి రాష్ట్రానికి వస్తున్నాయి. దావోస్ పర్యటనలో ఆర్.ఎం.జడ్ లాంటి సంస్థలను ఒప్పించి భారీ పెట్టుబడులు సాధించారు. అమరావతిని కేవలం రాజధానిగానే కాకుండా, భవిష్యత్ తరాల కోసం క్వాంటమ్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడ కేవలం ఉద్యోగాలే కాదు, అత్యాధునిక సాంకేతిక విజ్ఞానం, నైపుణ్యం కూడా యువతకు అందుతాయి. గతంలో పనులు సులభంగా అవ్వాలని 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనేవారు. కానీ లోకేశ్ ఒక అడుగు ముందుకు వేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నినాదంతో పనులను వేగవంతం చేస్తున్నారు. పెట్టుబడిదారులకు ఇచ్చే ప్రోత్సాహకాల విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, వెంటనే చెల్లించేలా 'ఎస్క్రో అకౌంట్లు' ఏర్పాటు చేసి ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచారు. కేవలం ఐటీ మాత్రమే కాదు, ఆర్సిలర్ మిట్టల్ వంటి స్టీల్ దిగ్గజం రెండువేల ఎకరాల్లో భారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా 28 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా లోకేశ్ అడుగులు వేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆశయం ప్రకారం ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలి. ఒక పెద్ద కంపెనీ వస్తే దాని చుట్టూ వందలాది చిన్న అనుబంధ పరిశ్రమలు వస్తాయి. తద్వారా స్థానికులకు అపారమైన అవకాశాలు దక్కుతాయి. అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు సమానంగా పంచడం (వికేంద్రీకరణ), యువతకు నైపుణ్యాన్ని అందించడం, పారిశ్రామిక వేగంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా లోకేశ్ చేస్తున్న కృషికి ప్రపంచ వ్యాప్తంగా అభినందనలు రావడం ముదావహం. ప్రతిపక్షం ఫేక్ ప్రచారాలతో ఇన్వెస్టర్లను భయపెట్టాలని చూస్తున్నా, లోకేశ్ మీద ఉన్న నమ్మకంతో గ్లోబల్ ఇన్వెస్టర్లు ఏపీకి రావడానికి ఉత్సాహం చూపుతున్నారు.గత ప్రభుత్వ హయాంలో 'రాష్ట్రంలో పరిశ్రమలు పెడితే మాకేమిస్తారు?' అని అడిగే విష సంస్కృతిని చూశాం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాత్రం మీరు పెట్టుబడులు పెడితే రాష్ట్రానికి ఏమిస్తారు, ప్రజలకు ఏమి చేస్తారు? అని అడిగే సత్సంప్రదాయంతో పనిచేస్తోంది. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టే ముందు భూమి గురించో, సౌకర్యాల గురించో, అనుమతుల గురించో కాదు, అంతకంటే ముఖ్యంగా సుస్థిరమైన, సమర్థవంతమైన పాలన గురించి చూస్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగుండడంతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు నమ్మకంగా ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వంలో కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాకపోగా ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రానికి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న లోకేశ్, రాబోయే రోజుల్లో ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను అందించే దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే తపనతో పనిచేస్తున్నారు. పెట్టుబడుల సాధనలో మన రాష్ట్రం రాకెట్ వేగంతో దూసుకుపోతున్నది.

దర్గాయి రమేష్ ఆటో డ్రైవర్ కు LOC ద్వారా రూ.4 లక్షల చెక్కు ను అందించిన కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్

తెహెల్కా న్యూస్ భువనగిరి 12-11-2026.

భువనగిరి పట్టణంలోని ఇందిరా నగర్ 23వ వార్డుకు చెందిన దర్గాయి రమేష్ ఆటో డ్రైవర్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వా రా 4 లక్షలు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో బాధితుడి వైద్య చికిత్సకు ఈ ఆర్థిక సాయం అం దించినట్లుకౌన్సిలర్ బర్రె పూజిత –బర్రె జహంగీర్ మాజీ మున్సిప ల్ చైర్మన్ తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతున్న దర్గాయి రమేష్ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాల్సి ఉండ గా, ఆర్థి క ఇబ్బందులను కుటుంబసభ్యు లు కౌన్సి లర్ బర్రె పూజిత జహం గీర్ ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీ సుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్య మంత్రి కార్యాల యానికి సిఫారసు చేయడంతో ఈ నెల 11న .4 లక్షల విలువైన గూజ జారీ అయింది.



చికిత్సకు ఆర్థిక భరోసా కల్పించి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి కౌన్సిలర్ బర్రె పూజితజహం గీర్ లకు బాధితుడి కుటుంబ స భ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట వార్డు నాయకులు భూషపాక రవి,బర్రె నరేందర్,గా యపాక వెంకటేష్,బర్రె క్రాంతి, బండారు లింగం వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

రోడ్డు ప్రమాద మరణాలు లేని జిల్లాగా రంగారెడ్డిని తీర్చిదిద్దాలి:డీఆర్ఓ శారదాదేవి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 12ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సేవ్‌లైఫ్ ఫౌండేషన్ సహకారంతో జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్ (ఖీణ) కార్యక్రమంపై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదా లను తగ్గించి,ప్రమాద మరణాలు లేని జిల్లాగా రంగారెడ్డిని తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వ యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మానికి డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ అఫ్రీన్ సిద్ధిఖీ,జిల్లా రవాణా అధికారి కె.వాసుదేవరావు, ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.రణేష్,రోడ్ సేఫ్టీ కన్సల్టెంట్ ధన్‌రాజ్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. పోలీస్,ఆర్‌అండ్‌బీ,ఎన్‌హెచ్‌ఏఐ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.సదస్సులో ప్రమాదాలకు కారణాలు, ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ల గుర్తింపు,రహదారుల మౌలిక సదుపాయాల మెరుగు దల, రోడ్డు భద్రతా ప్రమాణాల అమలు,ప్రమాద బాధి తులకు తక్షణ వైద్య సహాయం అందించే వ్యవస్థల బలోపేతంపై చర్చించారు.రోడ్డు ప్రమాదాల నివా రణకు శాస్త్రీయ విశ్లేషణతో పాటు ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించాలని అధికారులు సూచించారు. విలువైన మానవ ప్రాణాలను



కాపాడటమే జీరో ఫాటాలిటీ డిస్ట్రిక్ట్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

పేదల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి

-వచ్చే దీపావళి నాటికి ఇందిరమ్మ టవర్ల నిర్మాణాలు పూర్తి -- అర్హులందరికీ విడతలవారీగా ఇళ్ల కేటాయింపు

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 12ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

జల్‌పల్లి:పేదల సొంతింటి కలను సాకారం చేసి,వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి,రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లిలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం రాజేంద్రనగర్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లక్కీ డ్రా,కేటాయింపుల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సుమారు 30 వేల మంది ప్రజలు,లబ్ధిదారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఎకరా రూ.250 కోట్ల నుంచి రూ.270 కోట్ల వరకు విలువ చేసే భూముల్లో సైతం పేదల కోసం ఇందిరమ్మ టవర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ క్యూర్ (జఖ=జు) పరిధిలోని 23 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఈ నిర్మాణాలను వచ్చే దీపావళి నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని వెల్లడించారు.ఇళ్ల కేటాయింపులో కుల,మత,రాజకీయ వివక్షకు తావులేకుండా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని ,రాజేంద్రనగర్‌లో చిన్నారి చేతుల మీదుగా లక్కీ డ్రా నిర్వహించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 2,21,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని,మొదటి విడతలో ఇళ్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు .ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో పాటు సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డ్వాక్రా మహిళలకు రూ.73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు, 4.50 లక్షల మందికి కొత్త ఆసరా పెన్షన్లు అందిస్తోందని వివరించారు. ఈ నెల 19 నుంచి మహిళలకు చిలకపచ్చ రంగు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు.మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పేదల సంక్షేమం, ఆత్మగౌరవానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.నగరానికి దూరంగా కాకుండా ప్రజలు నివసించే ప్రాంతాలకు సమీపంలోనే అన్ని మౌలిక సదుపాయాలతో ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్,జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ ఆర్డీవో శ్రీధర్, పీడీ హౌసింగ్ చంపా నాయక్,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగ లక్ష్మారెడ్డి,మాజీ మేయర్ చిగిరింత పారిజాతం, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాచకొండ కోటను పర్యాటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరు గుతుంది

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 12-11-2026.

సంస్థాన్ నారాయణపూర్ మండ లంలోని చారిత్రక రాచకొండ కోట నుజిల్లా కలెక్టర్ అనురాగ్ జయం తి సందర్శించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కోట పైభాగం వరకు వెళ్లి పురాతన కోట గోడలు,చారిత్రక కట్టడాలు, కొలనులను పరిశీలించారు. వాటి చారి త్రక విశేషాలు,ప్రాధా న్యత గురించి సంబంధిత వివరా లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలె క్టర్ మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం,ప్రాచీన కట్టడా లు,సహజ సౌందర్యంతో ప్రత్యేక గుర్తింపు కలిగిన రాచకొండ కోట కుపర్యాటకంగా ఎంతో ప్రాధాన్య త ఉందన్నారు.ఇలాంటి చారిత్ర క ప్రదేశాలను పరిం



క్షించడంతో పాటు,పర్యాటకులను ఆకర్షించే విధంగా రాచకొండ కోటనుమరిం త అభివృద్ధి చేసేందుకు కృషి చే స్తామని తెలిపారు. రాచకొండ ప్రాంతానికి మరింత గుర్తింపు తీ సుకువచ్చేలా అవసరమైన చర్య లు చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివి జన్ అధికారి శేఖర్ రెడ్డి,తహసీ ల్దార్ శ్రీనివాస్ రెడ్డి,సంబంధిత అధికా రులు పాల్గొన్నారు.

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో గర్భిణులకు ఉచిత వైద్య శిబిరం

-సామూహిక శ్రీమంతాలు.

తెహెల్కా న్యూస్ భువనగిరి 12-11-2026.

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో చొల్లేరు గ్రామంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య శిబి రం నిర్వహించారు.క్లబ్ అధ్యక్షు రాలుపెండం స్వాతి వేణుగోపాల్ కార్యదర్శి ఉమా ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ జయశ్రీ గర్భిణులకు ఉచిత వైద్య పరీక్ష లు నిర్వహించి, అవసరమైన పో షకాహారం,గర్భధారణ సమయం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,బా లింతలకు తల్లిపాల ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ సూపర్ వైజర్ పద్మ,వార్డు కౌన్సిలర్ విశా ల బేగం ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ క్లబ్ సహ కారంతో సామూహిక శ్రీమంతాల కార్యక్రమం నిర్వహిం చారు. గర్భిణుల కుపూలు,పండ్లు పోష కాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు అరుణ క్లబ్ సభ్యులు వరలక్ష్మి, కళ్యాణి, అనిత,ప్రవంతి

తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను పూర్తి స్థాయి కరువు జిల్లా గా ప్రకటించాలి

-ఎల్ నినో ప్రభా వంతో వర్షాలు పడక నష్టపోయి న రైతులకు వెంటనే నష్టపరిహా రం చెల్లించి ఆదుకోవాలి

-సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామో దర్ రెడ్డి డిమాండ్.

తెహెల్కా న్యూస్ భువనగిరి 12-11-2026.

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు స కాలంలో కురవక పంటలు ఎండి పోయితీవ్రంగానష్టపోయిన రైతు లకు ప్రభుత్వం వెంటనే నష్టపరి హారం చెల్లించి వారిని ఆదుకోని, యాదాద్రి భువనగిరి జిల్లాను పూర్తిస్థాయి కరువు జిల్లాగా ప్రక టించాలని సీపీఐజిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాం డ్ చేశారు. యాదా ద్రి భువనగిరి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సీ పీఐ ఆధ్వర్యంలోజిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహిం చిన ధర్నాను ఉద్దేశించి దామోద ర్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని,పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు ఎండి పోవడంతో అప్పుల భారంతో రైతులు ఆర్థిక ంగా కుదేలవుతు న్నారని అన్నారు.ప్రభుత్వం తక్ష ణమే క్షేత్రస్థాయిలో పంట నష్టా న్ని అంచనా వేసి బాధిత రైతు లందరికీ వరీ ఎకరాకు 30 వేలు, పత్తి,కంది ఎకరాకు 50 వేలు, ఇతర వాణిజ్య పంటలకు ఎకరా కు 20 వేలు చొప్పున నష్టపరిహా రం ఇవ్వాలని,రైతులకు అవసర మైన సహాయ చర్య లు చేపట్టాల ని,రైతులకు పంట రుణాలు వా యిదా వేస్తూ వడ్డీ మాఫీ చేసి రీ షెడ్యూల్ సౌకర్యం కల్పిం చాలని, సాగునీరు మరియు తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతుల సమ స్యలను పరిష్కరిం చాలని కోరు తూ కలెక్టరేట్ ఏవో అంజి రెడ్డి కి



వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ,చేడే చంద్ర య్య జిల్లా కార్యవర్గ సభ్యులు గోద శ్రీరాములు, కురిమిద్ద శ్రీనివాస్, ఎండీ ఇమ్రాన్,చెక్క వెంకటేష్,కా ల్లూరి రాజయ్య,బండి జంగమ్మ, బచ్చనగోని గాల య్య, ఉప్పల ముత్యాలు, పల్లె శేఖర్ రెడ్డి,చిగు ర్ల లింగం, ఏశాల అశోక్,పేరబో యిన మహేందర్,జిల్లా సమితి సభ్యులు మండల కార్యదర్శులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతు సంఘం జాతీయ మహాసభ లను జయప్రదం చేయండి

-బట్టుపల్లి అనురాధ ఐద్వా జిల్లా కార్యదర్శి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 12-11-2026.

నల్లగొండ పట్టణంలో ఆల్ ఇండి యా కిసాన్ సభ ఏఐకేఎస్ నవం బర్ 15 నుంచి18 వరకు జరుగు 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. పట్టణ కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏఐకేఎస్ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరిం చడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం 2014 ఎన్నికల మేని ఫెస్టోలో స్వామినాథన్ కమిటీ స్థిపార్సుల ప్రకారం రైతులకు పెట్టిన పెట్టుబడికి 50 శాతం నిర్ణ యిస్తామని హామీ ఇచ్చి రెండోసా రి అధికారంలోకి వచ్చిన తర్వా త2022నాటికి రైతులఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించింది. రైతాంగానికి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నిలబెట్టుకోగా రైతులకు ద్రోహం చేసిందని న్నారు.దేశప్రజా నికం యావత్తు కరోనాతో అల్లా డుతున్న సమయంలో పంటలు పండించి140 కోట్ల మంది ప్రజల ఆహారాన్ని అందించిన రైతుల భూము లను కార్పోరేట్ కంపెనీ కట్టపెట్టేందుకు మూడు వ్యవసా య నల్ల చట్టాలను,విద్యుత్ సవ రణ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాల పైన 500 పైగా రైతు సం ఘాలు ఏకతాటిపై వచ్చి 13 మా సాల పాటు ఢిల్లీ సరిహద్దులో పోరాటం చేసి ప్రభుత్వంమెడలు వచ్చిందన్నారు.తెలంగాణలో జమీం దారులకు, జాగిరిదారుల కు,వెట్టిచాకిరి వ్యతిరేకంగా రైతు లను ప్రజలను సమీకరించి సా యుధ పోరాటాలు నడిపినటు వంటి చరిత్ర ఉన్నటువంటి ప్రాం తంలో మహాసభ నిర్వహిస్తున్నా మని తెలిపారు. జిల్లాలో రైతాం గం ఎదుర్కొంటున్న సాగునీరు తాగు నీరు సమస్యలపై ఏఐకే ఎస్ ఉద్యమాలు నిర్వహి స్తుంద ని,15వ తేదీన నల్లగొండ ఎన్జీ కళాశాల



మైదానంలో లక్ష మంది రైతులతో జరుగు భారీ బహిరం గ సభను ప్రజలు,కార్మిక రైతాం గం, మేధా వులు, విద్యార్థిని విద్యా ర్థులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జి ల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, రైతు సంఘం పట్టణ అధ్యక్ష కా ర్యదర్శులు బర్ల వెంకటేష్,బందె లఎల్లయ్య, డివైఎఫ్ఐ జిల్లాఉపా ధ్యక్షులు వనం రాజు,ఎస్ఎఫ్ఐ జిల్లాకార్య దర్శిలావు డియా రాజు మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు లు చింతల శివ,రైతు సంఘం పట్టణ నాయకులు వల్దాస్ అంజ య్య,నరాల నరసింహ, వెంకట య్య,భూమయ్య పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులం దరికీ ఒకేసారి గృహప్రవేశం చేయించాలి

-బిజెపి ఆధ్వర్యంలో

-డబల్ బెడ్ రూమ్ ల వద్ద ధర్నా.

తెహెల్కా న్యూస్ భువనగిరి 12-11-2026.

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలోడబుల్ బెడ్రూం లబ్ధి దారులు అందరికీ ఒకేసారి గృహ ప్రవేశం చేయించాలని సింగన్న గూడెం డబుల్ బెడ్ రూమ్ ల వద్ద ధర్నా చేసి అనంతరం ము న్సిపల్ అధికారి కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కిసా న్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశ రథ మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తామని హామీల నీటి మాటలు తప్ప చేసేది ఏమీ.ప్రభుత్వాలు మారు తున్న ప్రజల కష్టాలు తీరడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వ కాలయా పన మాటలు తప్ప చేతలు లేని చేతకాని అసమర్ధ పాలన పేరే కాంగ్రెస్ ప్రభుత్వంఅని. ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పుకునే డబుల్ బెడ్ రూమ్ లో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి పేదవాడికి సొంతిల్లు ఇవ్వడం లక్ష్యంగా భా రత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇస్తున్నారని,నెల క్రితం స్థానిక ఎమ్మెల్యే ఆర్భాటంగా ప్రారంభిం చి 440మందికి గాను108మంది కి అందించి తూతూ మంత్రంగా కనీస సదుపాయాలు లేని ఇళ్ళ ను అందించడం సిగ్గుచేటు అని అర్హుల ందరిని ఒకేసారి గృహప్రవే శం చేయించాలని లేనియె డల భారతీయ జనతా పార్టీ ఆధ్వ ర్యంలో ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు జాయిస్పల్లి శ్యాంసుందర్ రెడ్డి,పట్నం శ్రీనివాస్, మేడి కోటేష్ జనగాం కవిత,మంగు నరసింహా రావు, కారుపాటిరాజు, పట్నం కపిల్,కౌన్సిలర్లు బండారు



స్వర్ణ లత,భోజన శారదా,కొల్లోజు సతీ ష్,పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భా స్కర్,కొలిచిలిమ మల్లికార్జున్, ఎంగి సాయి ప్రసా ద్,నాగరాజు, జరపోతుల భరత్,తాడూరిబాల శంకర్, మామిడిజు పవన్,గాయ పాక పృద్వి,ఎంగి ప్రేమలత, బండారు లోకేష్, సుమలత, కనుకుం ట్లర మేష్, రాము, సుధాకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా అదనపుఎస్పీ చెబ్రోలు లక్ష్మీనారాయణ

తెహెల్కా న్యూస్ భువనగిరి 12-11-2026.

జిల్లా అదనపు ఎస్పీ చెబ్రోలు లక్ష్మీనారాయణ ఆలేరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు,స్టేషన్ నిర్వహ ణ,కేసుల నమోదు,దర్యాప్తు పు రోగతి,పెండింగ్ కేసుల వివరాల ను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పోలీస్ శాఖలో అమలవు తున్న వివిధ వర్టికల్స్ పనితీరు నుసమీక్షించి,వాటి అమలుతీరు పై సంబ ంధిత అధికారులను వి వరాలు అడిగి తెలుసు కున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రస్తుత శాంతి భద్రతల పరిస్థితి,సమస్యా త్మక ప్రాంతాలు,పెండింగ్ కేసులు వాటి పరిష్కారానికి తీసుకుంటు న్న చర్యల గురించి అధికారుల తో చర్చించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిస రాలను పరిశీలించి,స్టేషన్ నిర్వ హణ,పరిశుభ్రత,ప్రజలకు అందు బాటులో ఉన్న సౌకర్యాలను సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చేప్రతి ఫిర్యాదుదారుడి సమ స్యను ఓపికగా వినాలని,ఫిర్యా దులను గౌరవప్రదంగా స్వీకరిం చి,ప్రజలతో మర్యాద పూర్వకం గా వ్యవహరించాలని సిబ్బందికి సూచిం చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చేబాధితులకు న్యాయం జరు గుతుందనే నమ్మకాన్ని కల్పిం చాలని, ప్రతి ఫిర్యాదుపై నిష్పక్ష పాతంగా స్పందించి చట్టప్ర కారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తును వేగవంతం చేయాల ని,నేరాల నియం త్రణకు నిరంత రంఅప్రమత్తంగాఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవ లు



అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయు తంగా వి ధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ తనిఖీలో యాదాద్రి డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు,యా దగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్, ఆలేరు ఎస్‌హెచ్ఓ ఉదయ్,ఎస్ ఐ వినయ్ మరియు పోలీస్ స్టేష న్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా రైతు బజార్ లో ప్రభుత్వ ధరకే బియ్యం అమ్మకానికి ప్రత్యే క కౌంటర్ ప్రారంభం

తెహెల్కా న్యూస్ భువనగిరి 12-11-2026.

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ధర కే బియ్యంఅమ్మకాలకు పట్టణం లోని రైతు బజార్ లో ప్రత్యేక కౌంటర్ ను జిల్లా పౌర సరఫరాల అధికారి (DSO) రోజారాణి ప్రారంభించారు. ఈ కౌంటర్ లో ప్రభుత్వ ధరకే కిందిరకాల బియ్యంఅందుబాటు లో ఉంటాయి. ధరల వివరాలు కిలోకు. బీపీటీ బియ్యం – రూ. 66/– తెలంగాణ సోనా రూ. 74/– జేఎస్ఆర్ బియ్యం – రూ. 79/– ప్రజలు బయట మార్కెట్ లో ఎక్కువ ధర పెట్టి కొనకుండా,ఈ కౌంటర్ లోనేనాణ్యమైన బియ్యా న్ని ప్రభుత్వ ధరకే కొనుగోలు చే యాలని జిల్లా పౌర సరఫరాల అధికారి కోరారు.



బురుజుగల్లీ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి రూ.55,555 విరాళం అందజేత



అంబర్‌పేట, నవంబర్ 13 తెహెల్కా న్యూస్ :

బురుజుగల్లీ హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణ పనులకు భక్తులు, దాతలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఇందులో భాగంగా అంబర్‌పేట బురుజుగల్లీకి చెందిన గొంద్రా హనుమంత్ యాదవ్, ఆయన సతీమణి సుజాత, కుమారులు ప్రేమ్ రాజ్ యాదవ్, ప్రకాష్ రాజ్ యాదవ్ కుటుంబ సభ్యులు కలిసి ఆలయ నిర్మాణం కోసం రూ.55,555 విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా దాతల కుటుంబం అందించిన ఉదారమైన సహకారానికి అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ధర్మ కార్యానికి ముందుకొచ్చి ఆలయ నిర్మాణానికి చేయూతనివ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కె. దుర్గాప్రసాద్ రెడ్డి, పంజాల గిరిధర్ గౌడ్, సంజీవ్ చారి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, సాయినాథ్ యాదవ్, ఆకుల శ్రీనివాస్, రవీందర్ సింగ్ (బబ్లు), లక్ష్మణ్, దామోదర్ చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, ఆలయ నిర్మాణానికి సహకారం అందించిన దాతలకు, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షాలు గొంద్రా హనుమంత్ యాదవ్ కుటుంబ సభ్యులతో పాటు దాతలందరిపై, సహకరించిన ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లికూతుళ్లు అదృశ్యం

ఎల్.బి.నగర్,నవంబర్ 12,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపురి కాలనీ, రోడ్ నం.01, శ్రీ వెంకటేశ్వర వైన్స్ ఎదురుగా నివాసం ఉంటున్న సంపంగి సురేష్ 39 ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అతని భార్య సంపంగి సుగుణ వయస్సు 35 మరియు వారి కుమార్తె సంపంగి నందిని వయస్సు 7అదృశ్యమైనట్లు నాగోల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఈ నెల 06.11.2026 తేదీ ఉదయం సుమారు 08:30 గంటలకు సంపంగిసుగుణ తన కుమార్తె నందినితో కలిసి, తాను పనిచేస్తున్న ఇళ్లలో జీతం తీసుకొని వస్తానని భర్తకు చెప్పి ఇంటి నుండి వెళ్లింది. అయితే, వారు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లతో పాటు వివిధ ప్రాంతాల్లో విస్తృత ంగా గాలించినప్పటికీ వారి ఆచూకీ లభించలేదు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని అదృశ్యమైన తల్లి, కుమార్తె ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టా రు.

బొమ్మలు విక్రయించేందుకు వెళ్లి అదృశ్యమైన 60 ఏళ్ల వ్యక్తి -- ఆచూకీ కోసం పోలీసుల గాలింపు

ఎల్.బి.నగర్,నవంబర్ 12,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపురి కాలనీ, రోడ్ నం.02, ఆర్‌సీఆర్ రేషన్ షాప్ సమీపంలో నివాసం ఉంటున్న సుందరరాజ్ పాండియన్ (45) ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అతని అన్న పెరుమాళ్ (60) అదృశ్యమైనట్లు నాగోల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, పెరుమాళ్ తన తమ్ముడు సుందరరాజ్ పాండియన్‌తో కలిసి నివసిస్తూ, అలంకరణ బొమ్మలను వీధివీధికి తిరుగుతూ విక్రయిస్తూ జీవనం సాగించేవాడు. ఆయనకు వివాహం కాలేదని, కుటుంబం లేదని, సాధారణ విషయాలపై పూర్తి అవగాహన ఉండదని ఫిర్యాదుదారుడు తెలిపాడు. ఈ క్రమంలో 05.10.2026 తేదీ ఉదయం సుమారు 08:00 గంటలకు బొమ్మలు అమ్మడానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిన పెరుమాళ్ తిరిగి ఇంటికి రాలేదు. గతంలో కూడా ఇదే విధంగా రెండు పర్యాయాలు ఇంటి నుంచి వెళ్లి 10 నుంచి 15 రోజుల తర్వాత తిరిగి వచ్చేవాడని, ఈసారి కూడా అలాగే వస్తాడని భావించి కుటుంబ సభ్యులు వేచి చూసి, తెలిసిన ప్రాంతాలు మరియు ఇతర ప్రదేశాల్లో వెతికినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. పెరుమాళ్ వద్ద మొబైల్ ఫోన్ కూడా లేదని ఫిర్యాదుదారుడు తెలిపాడు.

ఐ ఎల్ పి ఎ 6వ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

-ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిల్ల రాజేంద్ర ప్రసాద్

-వరంగల్ జిల్లా కోర్టులో ప్రెస్ మీట్

తెహెల్కా న్యూస్ నవంబర్12

హనుమకొండ జిల్లా కేంద్రం 'డి' కన్వెన్షన్ లో ఈ నెల నవంబర్ 14 న జరుగు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ 6వ రాష్ట్ర సదస్సుకు రాష్ట్రంలోని న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సదస్సు కన్వీనర్ చిల్ల రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు, ఐ ఎల్ పి ఎ నాయకులతో కలిసి గోడ పత్రికలను, ఆవిష్కరించి ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ పిలుపునిచ్చిన 'పే బ్యాక్ టు సొసైటీ' లక్ష్యంగా నల్ల కోట్లతో నీలి విప్లవం నినాదంతో ఐ ఎల్ పి ఎ పనిచేస్తుందని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో నిరంతరం బహుజన అణగారిన పేద న్యాయవాదుల వృత్తి నైపుణ్యం కోసం కృషి చేస్తూనే బహుజన సమాజ చైతన్యం కోసం పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సదస్సు కో కన్వీనర్ తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ సాంస్కృతిక విప్లవం విజయవంతం కాకుండా బహుజన సమాజ విముక్తి జరగదని, భారత రాజ్యాంగం న్యాయవాదులకు ఉపయోగపడే గ్రంథమే కాదని బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చే స్ఫూర్తిదాయక వాహనమని అలాంటి రాజ్యాంగ స్ఫూర్తిని గ్రామగ్రామానికి తీసుకెళ్లడమే ఐ ఎల్ పి ఎ లక్ష్యమని ఆయన అన్నారు. అణగారిన వర్గ న్యాయవాదులకు, ప్రజలకు ఐ ఎల్ పి ఎ మార్గదర్శిగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ బి.సి మోర్చా జాతీయ అధ్యక్షులు చౌదరి వికాస్ పటేల్ అధ్యక్షతన జరుగు రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా విశ్రాంత హై కోర్టు జడ్జి, తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ కమీషన్ కమీషనర్ జస్టిస్ ఈద తిరుమలదేవి హాజరవుతున్నారని, గౌరవ అతిథులుగా వరంగల్, హనుమకొండ జిల్లా జడ్జిలు వి.బి. నిర్మలా గీతాంబ, ఎం.ఆర్. సునీత లు, పంచాయతీ రాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క, వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హాజరవుతున్నారని తెలిపారు. 79 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మహిళా స్వేచ్ఛ అనే అంశంపై ప్రొఫెసర్ ఇ. సుధారాణి, ఎస్ ఐ ఆర్ పేరుతో ఓట్ల తొలగింపు అనే అంశంపై ప్రొఫెసర్ గుగులోతు వీరన్న నాయక్, సామాజిక న్యాయం – బహుజనుల ఐక్యత అనే అంశంపై తెలుగు అకాడమీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రజాస్వామ్యంలో జడ్జీల నియామకం – లోపాలు అనే అంశంపై ఐ ఎల్ పి ఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పొన్నం దేవరాజు గౌడ్ ఉపన్యాసాలు ఇస్తారని తెలిపారు. వీరితో పాటు ఐ



ఎల్ పి ఎ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్ జె శాంసన్, బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు దాసురాం నాయక్, రాష్ట్రీయ ముక్తి మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి ముఫ్తీ మహమ్మద్ ఫహీమొద్దీన్, బ్యాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి నరేందర్ తదితర మేధావులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర కమిటి సలహాదారు బండి మొగిలి, సభ్యులు ఎగ్గడి సుందర్ రామ్, జన్ను పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విలాసాగరం సురేందర్ గౌడ్, గురిమిల్ల రాజు, ఐ ఎల్ పి ఎ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పులిగిల్ల బిక్షపతి, చింత సాంబశివరావు, ఐ ఎల్ పి ఎ హనుమకొండ బార్ అధ్యక్ష కార్యదర్శులు పూసపెల్లి శ్రీనివాస్, నాంసాని చంద్రశేఖర్, ఐ ఎల్ పి ఎ వరంగల్ బార్ అధ్యక్ష ప్రధాన ప్రధాన కార్యదర్శులు పెండ్యాల అనిల్, అనుమాండ్ల రాజ్ కుమార్, ఐ ఎల్ పి ఎ జిల్లా నాయకులు జన్ను ప్రభాకర్, కలకోటి మహేందర్, అబ్దుల్ నభి, కట్కూరి సూరయ్య, అఖిల్ పాషా, కృష్ణ, గట్టు రవి తదితరులు హాజరయ్యారు.


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890

MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store

GOLD & SILVER RATES

24 kt	₹	1,39,800	10gms
22 kt	₹	1,28,150	10gms
SILVER	₹	1,87,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

బీజేపీ సీనియర్ నాయకులు గురు ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 12

స్వచ్ఛ భారత్ మాజీ కన్వీనర్, వసంత్ నగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గురు ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు గురు ప్రసాద్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని, పార్టీ బలోపేతానికి మరియు ప్రజాసేవలో అందిస్తున్న సేవలను కొనియాడారు. గురు ప్రసాద్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ మరిన్ని సంవత్సరాలు ప్రజలకు, పార్టీకి సేవలందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి కెపిహెచ్బి డ వసంత నగర్ డివిజన్ లలోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మూత్రశాలల నిర్మాణంపై సుధీర్ రెడ్డి పరిశీలన

ఎల్.బి.నగర్,నవంబర్ 12,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

హయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం నూతనంగా నిర్మిస్తున్న మూత్రశాలలను స్థానిక బస్తీవాసులతో కలిసి పరిశీలించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా స్థానిక బస్తీవాసులు మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ గోడకు ఆనుకుని మూత్రశాలలు నిర్మించడం వల్ల చుట్టుపక్కల నివాస ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపించి స్థానికులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని కావున వాటి నిర్మాణ స్థలాన్ని మార్చాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన సుధీర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఇంత పెద్ద పాఠశాల నందు మూత్ర శాలలు కూడా ఎంతో ముఖ్యం అని తెలిపారు. మూత్రశాలల నిర్మాణాన్ని పాఠశాల ప్రహరీ గోడ నుంచి ఐదు అడుగుల లోపలికి జరిపి చేపట్టాలని దుర్వాసన బయటకు వ్యాపించకుండా తగిన ఎగ్జాస్ట్ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే మూత్రశాలల నిర్వహణ కోసం నెల,నెల ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో మూత్రశాలలు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న డైనింగ్ హాల్‌ను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్వహణ లేకపోవడంతో డైనింగ్ హాల్ చెత్తాచెదారంతో నిండిపోయి నిరుపయోగంగా మారడాన్ని గమనించారు.వెంటనే డైనింగ్ హాల్‌లో ఫ్లోరింగ్ పనులను దాతల సహాయంచే మరమ్మతులు చేయించి అవసరమైన బండలు వేయించి ప్రస్తుతం ఉన్న వంటశాలను డైనింగ్ హాల్‌లోకి మార్చి వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. విద్యార్థు లకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు స్థానిక బస్తీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి



సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్,సీనియర్ భారస నాయకులు భాస్కర్ సాగర్,దీపావళి శ్రవణ్,నక్క దర్శన్,రాకేష్,సందీప్,మధు,రమేష్ ముదిరాజ్,గోపి పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

భీమునికుంట చెరువుతో ప్రజల బతుకులు దుర్భరం ఎర్రబెల్లి సతీష్ రావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 12



ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భీమునికుంట చెరువు దోమల ఉత్పత్తి కేంద్రంగా మారిందని, విపరీతమైన దుర్వాసనతో పరిసర కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆందోళన వ్యక్తం చేశారు., ఈరోజు స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి చెరువును సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. శాతవాహన కాలనీ, రాంకీ విలాస్, సాయిచరణ్ కాలనీ, ఇంద్రా హిల్స్, జలవిహార్ తదితర కాలనీల ప్రజలు దోమల బెడదతో ప్రశాంతంగా జీవించలేని పరిస్థితి నెలకొందన్నారు. జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు వెంటనే స్పందించి అన్ని కాలనీల్లో ఫాగింగ్ చేపట్టాలని, భీమునికుంట, ఎల్లమ్మ చెరువు, అంబీర్ చెరువు, పర్కి చెరువుల్లో దోమల లార్వా వృద్ధి చెందకుండా తక్షణమే ఆమోదిత లార్విసైడ్ మందులు వినియోగించాలని కోరారు. చెరువుల్లో చెత్తాచెదారం తొలగించి, దుర్వాసనకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు చెరువులను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భీమునికుంట పక్కన ఉన్న 100 అడుగుల రోడ్డుపై ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో ఉద్యోగాలు ముగించుకుని తిరిగి వచ్చే మహిళలు, ఉద్యోగులు, స్థానిక ప్రజలకు భద్రత కల్పించాలని కోరారు. రోడ్డును పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పోలీసు పెట్రోలింగ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే చర్యలు చేపట్టాలని ఎర్రబెల్లి సతీష్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మూర్తి, కృష్ణ మోహన్, బసవరాజు, వెంకటరమణ రెడ్డి, శ్రీనివాస్, విష్ణు, వెంకట్ నాయక్, శ్రీను నాయక్, వెంకటేశ్వర్ రావు,పీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ జేఏసీ కార్యాచరణ

-ఐక్యంగా పనిచేయాలని సీనియర్ నాయకుల నిర్ణయం

కూకట్ పల్లి తెహెల్కా కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ సెప్టెంబర్ 12

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ జేఏసీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అట్టడుగు వర్గాల వరకు చేరేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికారంలోకి రావడం, కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు సంకల్పించారు. కూకట పల్లి నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ఐక్యతతో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ సమావే శంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన సంజీవ రావు, సీనియర్ నాయకులు సీహెచ్ కొండల్ రెడ్డి, కార్పొరేటర్‌గా పోటీ చేసిన విట్టల్ రెడ్డి, అబ్దుల్ బాకీ, మాజీ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్‌పుత్, రాజశేఖర్ రెడ్డి, సుంకన్న, గోవింద్ గౌడ్, ఎస్సీ సెల్ రాము, మైనారిటీ సెల్ చోటా మొయిజ్, షేక్, నాగేశ్వరరావు, నరేష్, వెంకటేష్ యాదవ్, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జేఏసీ.

వడ్ల కొనుగోళ్లలో జాప్యం.రైతుల కు తప్పని ఇబ్బందులు.

-20 రోజు ల క్రితమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా.

-ఇప్పటికీ కొనుగో ళ్లు చేపట్టకపోవడంపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

తెహెల్కా న్యూస్ భువనగిరి 12-11-2026.



భువనగిరి మండలంలోని అనాజీపూర్,నందనం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడుజనగాం పాండు,రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క రాఘు వేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోళ్లలో జరుగు తున్నజాప్యంపైరైతులతో మాట్లా డి సమస్యలను అడిగి తెలుసు కున్నారు.అనంతరం వారు మా ట్లాడుతూ.. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి 20 రోజుల క్రితమే మండలంలోని ప లు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేం ద్రాలను ప్రారంభించినప్పటికీ,ఇ ప్పటివరకు కొనుగోళ్లు ప్రారంభిం చకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైస్ మిల్లర్లతో కుమ్మక్కై దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తోందని ఆరోపిం చారు. సరైనవిద్యుత్ సరఫరా లేకపంట లు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని,చేతికొచ్చిన కొద్ది పాటి పంటనైనా ప్రభుత్వం కొను గోలు చేయకపోవడంతో రైతులు దళారులకు రూ.1,800 నుంచి రూ.1,900కే విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల కు బార్దాన్ గోనె సంచులు చేరలే దని,రైస్ మిల్లుల కేటాయింపులు కూడాపూర్తికాలేదని పేర్కొన్నారు వెంటనే గోనె సంచులు సరఫరా చేసి,రైస్ మిల్లులను కేటాయించి వడ్ల కొనుగోళ్లు ప్రారంభించేలా భువనగిరి ఎమ్మెల్యే ప్రత్యేక చొర వతీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్,మాజీ సింగిల్ విండో చైర్మన్ బల్గూరి మధుసూ దన్ రెడ్డి,బీఆర్ఎస్ జిల్లా నాయ కులు గోద శ్రీనివాస్ గౌడ్,మదర్ డైరక్టర్ కస్తూరి పాండు,నందనం సర్పంచ్ నాగేల్లి గిరిజ రమేష్ గౌడ్,బీఆర్ఎస్ యువ నాయకు లు మట్ట దానంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్,బాత్క అశోక్ యాదవ్, బొల్లేపల్లి మాణిక్యం,ఎలిమినేటి విఠల్ రెడ్డి,చింతల దేవేందర్గౌడ్ బొల్లేపల్లి అశోక్,ఎదునూరి చం ద్రయ్య,మొలుగు నాగరాజు,మ ట్ట బాలకృష్ణ గౌడ్,రైతులు ఎలి మినేటి మధుసూదన్ రెడ్డి,మల్లా రెడ్డి,రవీందర్ రెడ్డి,నోముల వెంక ట్ రెడ్డి తదితర గ్రామాల రైతులు మహిళలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో జర్నలిజం మనుగడ ప్రశ్నార్థకమవుతోందా?

పాలకుల పెత్తనం.. మీడియా వ్యాపార ధోరణి.. ప్రజాస్వామ్యానికి పెనుముప్పు!
ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల గొంతుకగా నిలవాల్సిన జర్నలిజం నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. పాలకులను ప్రశ్నించాల్సిన మీడియా పాలకుల ప్రాపకంలోకి వెళ్లిందా? అధికారాన్ని నిలదీయాల్సిన కలం అధికారానికి వంతపాడుతోందా? ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన మీడియా సంస్థలు తమ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల చుట్టూ తిరుగుతున్నాయా? అనే ప్రశ్నలు సమాజంలో చర్చకు వస్తున్నాయి.
ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం శాశ్వతం కాదు. అధికారం ప్రజలు ఇచ్చిన తాత్కాలిక బాధ్యత మాత్రమే. కానీ అధికారంలోకి వచ్చిన కొందరు పాలకులు తమను ప్రశ్నించడాన్ని వ్యక్తిగత అవమానంగా భావిస్తే, అక్కడ ప్రజాస్వామ్య విలువలు బలహీనపడే ప్రమాదం ఉంటుంది. విమర్శను శత్రుత్వంగా, ప్రశ్నను కుట్రగా, నిరసనను నేరంగా చిత్రీకరించే ధోరణులు పెరిగితే ప్రజాస్వామ్యానికి అవసరమైన స్వేచ్ఛ క్రమంగా కుంచించుకుపోతుంది.
ప్రజాస్వామ్యానికి ఎన్నికలే ప్రాణం కాదు..

-ప్రశ్నించే స్వేచ్ఛ కూడా ప్రాణమే!

1. ఎన్నికల్లో గెలవడం ప్రజాస్వామ్యం.. నిరంకుశంగా పాలించడం కాదు!
ప్రజలు ఓటు వేసి ఒక ప్రభుత్వాన్ని ఎన్నుకున్నంత మాత్రాన ఆ ప్రభుత్వానికి ప్రశ్నించలేని అధికారం ఇచ్చినట్లు కాదు. ప్రజలు ఇచ్చిన అధికారం రాజ్యాంగ పరిధిలోనే పనిచేయాలి. పాలకులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి.
కానీ అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే జర్నలిస్టులపై కేసులు, బెదిరింపులు, వేధింపులు, ప్రకటనల నిలిపివేత వంటి ఒత్తిళ్లు వస్తున్నాయనే ఆరోపణలు ప్రజాస్వామ్య వ్యవస్థలో తీవ్రమైన చర్చకు కారణమవుతున్నాయి.
ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యంలో పాలకుల విధానాలను విమర్శించడం దేశద్రోహం కాదు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర కాదు. అధికారంలో ఉన్నవారికి నచ్చని వార్త కూడా వార్తే. ప్రజలకు అసౌకర్యం కలిగించే నిజం కూడా జర్నలిజంలో భాగమే.
2. జర్నలిజాన్ని దెబ్బతీస్తున్నది కేవలం రాజకీయ ఒత్తిడేనా?
జర్నలిజం ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని కేవలం రాజకీయ పాలకులకే పరిమితం చేయలేం. మీడియా రంగంలోకి ప్రవేశించిన వ్యాపార ప్రయోజనాలు కూడా పరిశీలించాల్సిన అంశమే.
ఒకప్పుడు పత్రికలు, వార్తా సంస్థలు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే ప్రధాన బాధ్యతగా భావించేవి. ఇప్పుడు కొన్ని సంస్థల్లో వార్త కంటే వ్యాపారం, ప్రజా ప్రయోజనం కంటే యాజమాన్య ప్రయోజనం, సంపాదకీయ స్వేచ్ఛ కంటే రాజకీయ అనుబంధాలు ప్రాధాన్యం పొందు తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.
దీంతో మూడు రకాల ప్రమాదాలు ఏర్పడుతున్నాయి.
యాజమాన్య ఆధిపత్యం: కొద్దిమంది పారిశ్రామికవేత్తలు లేదా సంస్థల చేతుల్లో మీడియా సంస్థలు కేంద్రీకృతమైతే వార్తల వైవిధ్యం తగ్గే అవకాశం ఉంటుంది.
ప్రకటనల రాజకీయాలు: ప్రభుత్వ ప్రకటనలు, కార్పొరేట్ ప్రకటనలు మీడియా ఆర్థిక మనుగడను ప్రభావితం చేస్తే సంపాదకీయ స్వతంత్రతపై ఒత్తిడి ఏర్పడవచ్చు.
టీఆర్పీ, వ్యూస్ పోటీ: ప్రజా సమస్యల కంటే సంచలనాలు, వ్యక్తిగత దూషణలు, రాజకీయ ఘర్షణలకు ఎక్కువ ప్రాధాన్యం లభించవచ్చు.
ఇలాంటి పరిస్థితుల్లో జనం భావిస్తున్నట్లుగా ఎవరి డబ్బా వారు కొట్టుకునే మీడియా పోటీ పెరిగి, ప్రజలకు వాస్తవాలు అందించే బాధ్యత వెనుకబడే ప్రమాదం ఉంది.
అయితే అన్ని మీడియా సంస్థలను ఒకే గాటన కట్టడం సరైంది కాదు. నిబద్ధతతో పనిచేస్తున్న జర్నలిస్టులు, స్వతంత్ర మీడియా సంస్థలు కూడా దేశంలో ఉన్నాయి.
3. మీడియా మాఫియా అనే ప్రమాదం ఎక్కడ మొదలవుతుంది?
మీడియా ఒక వ్యాపారంగా మారవచ్చు. కానీ వార్తలను వ్యాపార ప్రయోజనాలకు అనుగుణంగా తయారుచేసే స్థితి ఏర్పడితే అది ప్రజాస్వామ్యానికి సమస్యగా మారుతుంది.
ఒక సంస్థకు రాజకీయ అనుబంధం ఉండవచ్చు. మరో సంస్థకు కార్పొరేట్ ప్రయోజనాలు ఉండవచ్చు. ఇంకొక సంస్థకు వ్యక్తిగత ఆధిపత్యం ఉండవచ్చు.
ఈ ప్రయోజనాలన్నీ వార్తల రూపకల్పనను ప్రభావితం చేయడం మొదలైతే ప్రజలకు అందాల్సిన సమాచారం వక్రీకరించే అవకాశం ఉంది.
అప్పుడు మీడియా ప్రజలకు సమాచారాన్ని అందించే వేదికగా కాకుండా, ప్రజాభిప్రాయాన్ని తమకు అనుకూలంగా మలచుకునే సాధనంగా మారే ప్రమాదం ఉంటుంది.
ఇక్కడే అసలు ప్రశ్న.. ..?
మీడియా ప్రజలను చైతన్యవంతులను చేస్తోందా?
లేక ప్రజల ఆలోచనలను తన అవసరాలకు అనుగుణంగా నడిపిస్తోందా?
4. హిట్లర్ పోకడలు అనే విమర్శలోని అంతరార్థం
జనం ప్రస్తావించిన హిట్లర్ పోలికను చారిత్రకంగా కొంత జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. ఎన్నికల్లో గెలిచిన నాయకుడు నియంతృత్వ లక్షణాలను ప్రదర్శిస్తున్నాడనే విమర్శకు, హిట్లర్ పాలనతో పూర్తిస్థాయి సమానత్వం ఉందని చెప్పడానికి తేడా ఉంది.
అయితే చరిత్ర చెప్పే ముఖ్యమైన పాఠం ఏమిటంటే.. ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరచడం, విమర్శకులను శత్రువులుగా చూడడం, అధికారాన్ని ఒక వ్యక్తి లేదా వర్గం చుట్టూ కేంద్రీకరించడం, మీడియాను ప్రచార సాధనంగా మార్చడం వంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైనవి.
ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందిన నాయకుడికి కూడా రాజ్యాంగం, చట్టం, న్యాయవ్యవస్థ, స్వతంత్ర మీడియా పట్ల బాధ్యత ఉంటుంది.
ప్రజలు ఎన్నుకున్న పాలకుడు ప్రజలకు సేవకుడు కావాలి. ప్రజలపై అధికారం చెలాయించే ప్రభువుగా మారకూడదు.
5. భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ పరిస్థితి ఏమిటి?
ఇది కేవలం భావోద్వేగంతో చర్చించాల్సిన అంశం కాదు. అంతర్జాతీయ నివేదికలు కూడా కొన్ని ఆందోళనలను వ్యక్తం చేస్తున్నాయి.
Reporters Without Borders (RSF) 2026 ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో భారతదేశానికి 180 దేశాల్లో 157వ స్థానం ఇచ్చింది. 2025లో 151వ స్థానం ఉండేది. ఈ సూచీ రాజకీయ, ఆర్థిక, చట్టపరమైన, సామాజిక, భద్రతా అంశాలను పరిశీలిస్తుంది. RSF G1
ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన =వబ్‌వతీం ×అర్‌ఙ్‌బ్‌వ 2025 నివేదికలో మీడియా యాజమాన్య కేంద్రీకరణ, రాజకీయ ఒత్తిళ్లు, స్వతంత్ర జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావించింది.
ఆ నివేదికలో పేర్కొన్న వార్తా వినియోగ సర్వే మాత్రం ప్రధానంగా ఆన్‌లైన్‌లో వార్తలు చదివే ఆంగ్లభాషా వినియోగదారులపై ఆధారపడిందని గుర్తించాలి. reutersinstitute.politics.ox.ac.uk
2026 అక్టోబర్‌లో ఢిల్లీలో నిరసనలను కవర్ చేస్తున్న పలువురు జర్నలిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని =వబ్‌వతీం నివేదించింది. పోలీసుల వాదన, జర్నలిస్టుల ఆరోపణలు వేర్వేరుగా ఉన్నాయి. =వబ్‌వతీం o1
ఈ గణాంకాలు, ఘటనలు భారతదేశంలో జర్నలిజం ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించడానికి ఆధారాలు. అయితే ఒక సూచీ స్థానం మాత్రమే తీసుకొని దేశంలో జర్నలిజం పూర్తిగా అంతరించిపోయిందని తేల్చలేంకానీ....
6. జర్నలిస్టుల బాధ్యత కూడా అంతే కీలకం
ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో మీడియాకు కూడా అంతే బాధ్యత ఉంది.
ప్రశ్నించే స్వేచ్ఛ అంటే నిరాధార ఆరోపణలు చేసే హక్కు కాదు. విమర్శించే హక్కు అంటే వ్యక్తిగత కక్షలు తీర్చుకునే అధికారం కాదు. వార్తలను ప్రచురించే ముందు వాస్తవాలను ధ్రువీకరించడం, సంబంధిత పక్షాల వివరణ తీసుకోవడం, తప్పులు జరిగితే సరిదిద్దుకోవడం జర్నలిజం నైతిక బాధ్యత.
అలాగే జర్నలిస్టులు అధికారానికి అనుకూలంగా రాసినా, వ్యతిరేకంగా రాసినా ఒకే వృత్తిపరమైన ప్రమాణాలను పాటించాలి.
ప్రజలకు కావాల్సింది పాలకుల భజన చేసే మీడియా కాదు. ప్రతిపక్షాల ప్రచారకర్తగా పనిచేసే మీడియా కూడా కాదు.
ఎవరు అధికారంలో ఉన్నా తప్పును తప్పుగా, ఒప్పును ఒప్పుగా చెప్పగలిగే స్వతంత్ర మీడియా.
7. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎవరిది?
ప్రజాస్వామ్య పరిరక్షణ ఒక్క జర్నలిస్టుల బాధ్యత మాత్రమే కాదు. పౌరులు, న్యాయవ్యవస్థ, రాజకీయ పార్టీలు, మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వాలు అందరూ తమ బాధ్యతను గుర్తించాలి.
కొన్ని కీలకమైన మార్పులు అవసరం:
మీడియా సంస్థల సంపాదకీయ స్వతంత్రతకు చట్టపరమైన, ఆర్థికపరమైన రక్షణ ఉండాలి.
ప్రభుత్వ ప్రకటనలను రాజకీయ విధేయతకు బహుమతిగా లేదా విమర్శలకు శిక్షగా ఉపయోగించకూడదు.
జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, అక్రమ నిర్బంధాల ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరగాలి.
మీడియా యాజమాన్యాల ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల్లో పారదర్శకత ఉండాలి.
ప్రజలు కూడా ఒకే వార్తా సంస్థపై ఆధారపడకుండా వివిధ విశ్వసనీయ వనరుల నుంచి సమాచారాన్ని పరిశీలించాలి.
భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) పౌరులకు భావప్రకటనా స్వేచ్ఛను కల్పిస్తుంది. సుప్రీంకోర్టు కూడా ప్రజాస్వామ్యానికి స్వేచ్ఛాయుతమైన, సమాచారంతో కూడిన ప్రజాభిప్రాయం ఎంత అవసరమో తన తీర్పుల్లో స్పష్టం చేసింది. Sci API +1
8. ముగింపు:
ప్రజలే ప్రభువులైతే.. ప్రశ్నించే హక్కు కూడా ప్రజలదే!
నిజానికి ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. కానీ ప్రజలు ఎన్నుకున్న పాలకులు తమను తాము ప్రజలకంటే పైన ఉన్నవారిగా భావించడం మొదలైతే ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుంది.
అదేవిధంగా మీడియా సంస్థలు ప్రజల తరపున మాట్లాడాల్సిన బాధ్యతను మరిచి, అధికార కేంద్రాలకు లేదా ఆర్థిక శక్తులకు దగ్గరవుతుంటే ప్రజలకు వాస్తవాలు చెప్పే వేదికలు క్రమంగా బలహీనపడతాయి.
ఒకప్పుడు పాలకుల తప్పులను బయటపెట్టడానికి జర్నలిస్టులు కలాన్ని ఆయుధంగా ఉపయోగించేవారు.
ఇప్పుడు ఆ కలం ఎవరి ప్రయోజనాలకు పనిచేస్తోందో ప్రజలు ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.
గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటే...!
ప్రజాస్వామ్యంలో పాలకులు మారవచ్చు.. ప్రభుత్వాలు మారవచ్చు.. రాజకీయ పార్టీలు మారవచ్చు. కానీ ప్రశ్నించే గొంతుక మాత్రం మూగబోకూడదు.
మీడియా బలహీనపడితే ప్రజలకు సమాచారం అందించే మార్గాలు బలహీన పడతాయి. జర్నలిజం తన విశ్వసనీయత కోల్పోతే ప్రజాస్వామ్యానికి కాపలా దారులుగా ఉండాల్సిన వ్యవస్థల్లో ఒకటి బలహీనమవుతుంది.
అధికారాన్ని ప్రశ్నించని మీడియా, ప్రజల బాధలను పట్టించుకోని పాలన, నిజాలు తెలుసుకోకుండా స్పందించే సమాజం.. ఈ మూడూ కలిస్తే ప్రజాస్వామ్యానికి ఎదురయ్యే ప్రమాదం మరింత తీవ్రమవుతుంది.
ప్రజల చేతిలో ఓటు ఉండటం మాత్రమే ప్రజాస్వామ్యం కాదు. ఆ ఓటు వేసిన తర్వాత కూడా పాలకులను ప్రశ్నించే హక్కు, నిజాలను తెలుసుకునే స్వేచ్ఛ, తప్పులను ఎత్తిచూపే ధైర్యం ఉండటమే అసలైన ప్రజాస్వామ్యం!

-కోసమేరుపు....

పేరుకే ప్రజలే ప్రభువులా..?
పాలకులే శాశ్వత ప్రభువులా..?
ప్రజల గొంతుకగా ఉండాల్సిన మీడియా కూడా అధికారానికి, ఆర్థిక శక్తులకు తలవంచితే రేపటి తరానికి స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్యాన్ని ఎలా అందించగలం?
చెప్పాల్సింది చాలా ఉంది....
చదవాల్సింది మిగిలే ఉంది...

సకినాల సుధాకర్ పటేల్.
సీనియర్ జర్నలిస్టు.

మంగళగిరిలో 'ది రిజర్వ్' లగ్జరీ విల్లాలకు భూమిపూజ

-9.5 ఎకరాల్లో 59 ప్రీమియం విల్లాల నిర్మాణం



విజయవాడ తెహెల్కా న్యూస్ నవంబర్12:
అమరావతి రాజధాని ప్రాంతంలోని మంగళగిరిలో మిరానా రియాల్టీ సంస్థ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న 'ది రిజర్వ్' లగ్జరీ విల్లా ప్రాజెక్టుకు గురువారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. విజయవాడ--గుంటూరు జాతీయ రహదారి-16 సమీపంలో 9.5 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్రకుమార్, యార్లగడ్డ వెంకట్రావు, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంస్థ చైర్మన్ మురళీకృష్ణ యార్లగడ్డ మాట్లాడుతూ, ఆధునిక సదుపాయాలతో 4, 5 బీహెచ్‌కేలకు చెందిన 59 ప్రీమియం విల్లాలను నిర్మించనున్నట్లు తెలిపారు. క్లబ్‌హౌస్, పచ్చని ప్రాంగణాలు, ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తామన్నారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, భాగస్వాములు, గృహ కొనుగోలుదారులు పాల్గొన్నారు.

ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నీటి సరఫరా వ్యవస్థలను పరిశీలించిన జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్

-రాబోయే వేసవి తాగునీటి అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సమీక్ష

హైదరాబాద్ తెహెల్కా న్యూస్ నవంబర్12:
రాబోయే వేసవిలో ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి లభ్యతపై సవాళ్ల నేపథ్యంలో జలమండలి ముందస్తు చర్యలు ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ గురువారం ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల నీటి సరఫరా వ్యవస్థలను పరిశీలించారు. గండిపేట, హిమాయత్‌సాగర్‌లోని ప్రెజర్ ఫిల్టర్లు, గండిపేటలో ప్రతిపాదించిన అదనపు 10 ఎంఎల్‌డీ సామర్థ్యం గల ప్రెజర్ ఫిల్టర్ల ఏర్పాటు స్థలం, బుద్వేల్‌లోని 3 ఎంఎల్‌డీ ఫిల్టర్లు, పునరుద్ధరించాల్సిన పాత బుద్వేల్ ఫిల్టర్లు, మీర్‌ఆలంలోని నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. జలాశయాల్లో నీటి నిల్వలు, నాణ్యత, ఇన్‌టేక్ వ్యవస్థలు, శుద్ధి కేంద్రాల పనితీరు, ప్రెజర్ ఫిల్టర్ల సామర్థ్యాన్ని సమీక్షించారు. వేసవిలో అదనపు నీటిని సేకరించి శుద్ధి చేసి సరఫరా చేసేందుకు చేపట్టాల్సిన అత్యవసర పనులపై అధికారులతో చర్చించారు. అన్ని శుద్ధి కేంద్రాలు, ఫిల్టర్లు పూర్తిస్థాయి సామర్థ్యంతో పనిచేసేలా నిర్వహించాలని, నీటి రంగు మార్పుల వల్ల శుద్ధికి ఇబ్బంది కలగకుండా సాంకేతిక పరిష్కారాలు గుర్తించాలని ఆదేశించారు. అదనపు సేకరణ, శుద్ధి సామర్థ్యం పెంపునకు ప్రతిపాదించిన పనులను వెంటనే ప్రారంభించి గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ ప్రభుతో పాటు ట్రాన్స్‌మిషన్, క్యూఏటీ, ఓఅండ్ఎం విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పీసీసీ ప్రధాన కార్యదర్శి గంగుల గోవర్ధన్ రెడ్డికి ఘనంగా

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేప భాస్కర్ రెడ్డి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 12ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:
మహాత్మా గాంధీ లా కళాశాల ఛైర్మన్,పీసీసీ ప్రధాన కార్యదర్శి గంగుల గోవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని,మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరి ంచి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ చిలుక ఉపేందర్ రెడ్డి,రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత,ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పిడి లింగస్వామి గౌడ్,దుబ్బాక శేఖర్,నానవల జ్ఞానేశ్వర్ యాదవ్, అక్బర్, రాజు నాయక్,సుదర్శన్,పెద్దవూర సైదులు, ప్రేమ్ నాయక్, అలీ,పాషా, జగన్నాథం తదిత రులు పాల్గొని గంగుల గోవర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

తెలిపారు.

బిజినెస్

దేశీయ బ్యాంకులకు భారీ లాభాలు.. మూడు నెలల్లో రూ.1.16 లక్షల కోట్లు



దేశంలోని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల లాభాలు భారీగా పెరిగాయి. 2026-27 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్) బ్యాంకుల నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 20 శాతం వృద్ధి చెంది రూ.1.16 లక్షల కోట్లకు చేరింది. రుణాల మంజూరు పెరగడం, వాటిపై వచ్చే వడ్డీ ఆదాయం అధికం కావడం ఇందుకు ప్రధాన కారణాలని కేర్ఎడ్జ్ రేటింగ్స్ నివేదిక వెల్లడించింది. బ్యాంకులు ఇచ్చిన రుణాలు దాదాపు 19 శాతం పెరిగాయి. దీంతో రుణాలపై వచ్చే వడ్డీ ఆదాయం మెరుగుపడింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో బ్యాంకుల లాభాల వృద్ధి కేవలం 4.2 శాతానికే పరిమితం కావడం కూడా ఈసారి పెరుగుదలకు దోహదపడింది. అయితే బాండ్లపై వడ్డీ రేట్లు పెరగడంతో వాటి ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గిందని నివేదిక తెలిపింది. బ్యాంకుల ఆస్తులపై రాబడి (ఆర్ఓఏ) 0.07 శాతం పాయింట్లు పెరిగి 1.39 శాతానికి చేరింది. 2024-25 రెండో త్రైమాసికం తర్వాత ఇదే అత్యధికం. అయితే ఒకేసారి వచ్చిన ప్రత్యేక ఆదాయాలను పక్కనపెడితే ఈ రాబడిలో పెద్దగా మార్పు లేదు. ఈక్విటీపై మధ్యస్థ రాబడి (ఆర్ఓఈ) 0.79 శాతం పాయింట్లు పెరిగి 13.6 శాతానికి చేరింది. కేటాయింపులు తగ్గడంతో కొన్ని ప్రైవేటు బ్యాంకుల లాభాలు ఎక్కువగా పెరిగాయి. బ్యాంకుల ఆర్థిక భద్రతను సూచించే కామన్ ఈక్విటీ టైర్-1 (సీఈటీ-1) నిష్పత్తి కూడా ఏడాది క్రితంతో పోలిస్తే 0.87 శాతం పాయింట్లు పెరిగి 15.8 శాతానికి చేరింది. అన్ని బ్యాంకులూ ఆర్బీఐ నిర్దేశించిన కనీస ప్రమాణం కంటే మెరుగైన స్థితిలో ఉన్నాయని నివేదిక పేర్కొంది.

70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా కార్యక్రమం

-జనగామ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు

(జనగామ నవంబర్12 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లాలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కిషోర్ ఝా తో కలిసి జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారు జోడు రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం మారుజోడు రాంబాబు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉత్సాహాన్ని, శారీరక దృఢత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, జట్టుగా పనిచేసే తత్వం అలవడుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా సమాన ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. జనగామ జిల్లా క్రీడా రంగంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియ జేస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరో



హించాలని ఆకాంక్షించారు.

బ్యాంకు ఖాతా లేకున్నా డబ్బు పంపొచ్చు.. ఆర్బీఐ కొత్త నిబంధనలివే!



బ్యాంకు ఖాతా లేని వ్యక్తులు నగదు రూపంలో ఇతరుల బ్యాంకు ఖాతాల్లోకి డబ్బు పంపాలంటే ఎంత పంపొచ్చు? ఏటీఎం లేదా బ్యాంకు ప్రతినిధుల ద్వారా డబ్బు పంపితే పరిమితి ఎంత? ఇలాంటి అంశాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) స్పష్టమైన నిబంధనలు జారీ చేసింది. గతంలో ఉన్న నగదు బదిలీ పరిమితులను కొనసాగిస్తూనే, మోసాలను అరికట్టేందుకు కొన్ని భద్రతా చర్యలను తప్పనిసరి చేసింది.ఒక వ్యక్తికి బ్యాంకు ఖాతా లేకపోయినా, బ్యాంకు శాఖకు వెళ్లి నగదు రూపంలో ఇతరుల ఖాతాలో డబ్బు జమ చేయవచ్చు. ఇందుకు నెఫ్ట్ (చీజుఖీ) సేవను ఉపయోగించుకోవచ్చు. ఇలా ఒక వ్యక్తి గరిష్ఠంగా రూ.50 వేల వరకు నగదు పంపవచ్చు. ఈ పరిమితిని ఆర్బీఐ కొనసాగించింది. బ్యాంకు ఖాతా లేని వ్యక్తులు బిజినెస్ కరస్పాండెంట్లు (బ్యాంకు తరఫున గ్రామాలు, ఇతర ప్రాంతాల్లో సేవలందించే ప్రతినిధులు), ఏటీఎంలు లేదా అనుమతించిన ఇతర మార్గాల ద్వారా కూడా డబ్బు పంపవచ్చు. అయితే ఈ విధానంలో ఒక్కసారి రూ.5 వేలకు మించి పంపకూడదు. ఒక వ్యక్తి నెల మొత్తంలో పంపే డబ్బు రూ.25 వేలకు మించకూడదు.డబ్బు పంపే వ్యక్తికి బ్యాంకు ఖాతా ఉన్నా, డబ్బు తీసుకునే వ్యక్తికి ఖాతా లేకపోవచ్చు. అలాంటి వారికి ఏటీఎంలు, బ్యాంకు ప్రతినిధులు లేదా ఇతర అనుమతించిన మార్గాల ద్వారా నగదు అందించవచ్చు. అయితే ఒక్కసారి గరిష్ఠంగా రూ.10 వేలు మాత్రమే పంపాలి. ఒక వ్యక్తికి నెలలో ఇలా అందించే మొత్తం రూ.25 వేలకు మించకూడదు.డబ్బు పంపే వ్యక్తి మొబైల్ నంబర్‌ను బ్యాంకు ధ్రువీకరించాలి. కేవైసీ నిబంధనల ప్రకారం గుర్తింపు పత్రాన్ని కూడా నమోదు చేయాలి. నగదు రూపంలో పంపిన డబ్బును గుర్తించేందుకు నెఫ్ట్, ఐఎంపీఎస్ లావాదేవీల వివరాల్లో ప్రత్యేక సంకేతం ఉండాలి. డబ్బు పంపిన వ్యక్తి వివరాలను కూడా బ్యాంకులు నమోదు చేయాలి.ఒక బ్యాంకు ఖాతాలోకి అకస్మాత్తుగా ఎక్కువ మొత్తంలో డబ్బు జమ అవుతున్నా, అనుమానాస్పద లావాదేవీలు జరుగుతున్నా బ్యాంకులు వెంటనే పరిశీలించాలి. అనుమానం బలపడితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి. డబ్బు బదిలీలు వీలైనంత త్వరగా పూర్తిచేయాలి. బ్యాంకుల మధ్య నగదు లావాదేవీలు ఆర్బీఐ ఆమోదించిన వ్యవస్థల ద్వారానే జరగాలి.

ఐపీఎల్‌లో మరో రెండు కొత్త జట్లు? బీసీసీఐ కీలక ప్రకటన!

ఐపీఎల్‌లో జట్ల సంఖ్యను 10 నుంచి 12కు పెంచే ఆలోచన ప్రస్తుతానికి లేదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. 2028 నుంచి 12 జట్లతో ఐపీఎల్ నిర్వహిస్తారంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై బోర్డులో అధికా రికంగా, అనధికారికంగా కూడా ఎలాంటి చర్చ జరగలేదని వెల్లడించారు. 2027లో జరిగే ఐపీఎల్ 20వ సీజన్ కావడంతో దానిపైనే ప్రస్తుతం దృష్టి సారించినట్లు సైకియా తెలిపారు. ఆ సీజన్‌ను ఘనంగా నిర్వహించడమే తమ ముందున్న లక్ష్యమ న్నారు. అంతకుమించి ఎలాంటి ప్రణాళికలు పరిశీలి ంచడం లేదని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 12 జట్ల విస్తరణపై మీడియాలో వస్తున్న కథనాలన్నీ ఊహాగానాలేనని కొట్టిపారేశారు. 2027 మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీల ఆటగాళ్ల కొనుగోలు పరిమితిని రూ.125 కోట్ల నుంచి రూ.150 కోట్లకు పెంచుతారన్న ప్రచారంపైనా సైకి యా స్పందించారు. టీమ్ పర్స్ పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకో లేదన్నారు. వచ్చే ఏడాది మెగా వేలం జరగనుందని, డిసెంబరు 16న జరగనున్న వేలం ప్రస్తుత సైకిల్‌లో చివరిదని తెలిపారు. ఆ తర్వాతే తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుత ఏప్రిల్-మే విండోకు బదులుగా జనవరిలో ఐపీఎల్ నిర్వహించాలని కోల్‌కతా నైట్‌రైడర్స్ సహ యజమాని, నటి జూహీ చావ్లా ఇటీవల ఎక్స్‌లో చేసిన ప్రతిపాదనపై వ్యాఖ్యానించేందుకు సైకియా నిరాకరించారు. 2027 ఐపీఎల్ మార్చిలో ప్రారంభం కానుందని, ప్రస్తుతం దాని నిర్వహణపైనే దృష్టి పెట్టామని స్పష్టం చేశారు.ఐపీఎల్‌లో మరో రెండు కొత్త జట్లు? బీసీసీఐ కీలక ప్రకటన! ఐపీఎల్‌లో జట్ల సంఖ్యను 10 నుంచి 12కు పెంచే ఆలోచన ప్రస్తు తానికి లేదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. 2028 నుంచి 12 జట్లతో ఐపీఎల్ నిర్వహిస్తారంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేద న్నారు. ఈ అంశంపై బోర్డులో అధికారికంగా, అనధికారికంగా కూడా ఎలాంటి చర్చ జరగలేదని వెల్లడించారు. 2027లో జరిగే ఐపీఎల్ 20వ సీజన్ కావడంతో దానిపైనే ప్రస్తుతం దృష్టి సారించినట్లు సైకియా తెలిపారు. ఆ సీజన్‌ను



ఘనంగా నిర్వహించడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అంతకుమించి ఎలాంటి ప్రణాళికలు పరిశీలించడం లేదని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 12 జట్ల విస్తరణపై మీడియాలో వస్తున్న కథనాలన్నీ ఊహాగానాలేనని కొట్టిపారేశారు. 2027 మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీల ఆటగాళ్ల కొనుగోలు పరిమితిని రూ.125 కోట్ల నుంచి రూ.150 కోట్లకు పెంచుతారన్న ప్రచారంపైనా సైకియా స్పందించారు. టీమ్ పర్స్ పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. వచ్చే ఏడాది మెగా వేలం జరగనుందని, డిసెంబరు 16న జరగనున్న వేలం ప్రస్తుత సైకిల్‌లో చివరిదని తెలిపారు. ఆ తర్వాతే తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుత ఏప్రిల్-మే విండోకు బదులుగా జనవరిలో ఐపీఎల్ నిర్వహించాలని కోల్‌కతా నైట్‌రైడర్స్ సహ యజమాని, నటి జూహీ చావ్లా ఇటీవల ఎక్స్‌లో చేసిన ప్రతిపాదనపై వ్యాఖ్యానించేందుకు సైకియా నిరాకరించారు. 2027 ఐపీఎల్ మార్చిలో ప్రారంభం కానుందని, ప్రస్తుతం దాని నిర్వహణపైనే దృష్టి పెట్టామని స్పష్టం చేశారు.

స్పోర్ట్స్

భారత్‌తో వన్డే సిరీస్.. న్యూజిలాండ్ జట్టులోకి కొత్త పేసర్



భారత్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌ల కోసం న్యూజిలాండ్ జట్టులో మార్పులు చోటుచేసుకున్నాయి. 31 ఏళ్ల కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ బ్రెట్ రాండెల్‌కు తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కింది. నాలుగు, అయిదో వన్డేల కోసం అతడిని ఎంపిక చేసినట్లు న్యూజిలాండ్ క్రికెట్ గురువారం ప్రకటించింది. మరోవైపు ఆల్‌రౌండర్ జోష్ క్లార్క్‌సన్‌ను కూడా జట్టులోకి తీసుకుంది.రాండెల్ ఇప్పటివరకు 145 ప్రొఫెషనల్ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో న్యూజిలాండ్-ఏ తరఫున అయిదు మ్యాచ్‌లు ఉన్నాయి. ఇటీవల డెర్బీషైర్ తరఫున కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని తిరిగొచ్చాడు. దేశవాళీ క్రికెట్‌లో కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్న అతడికి అంతర్జాతీయ జట్టులో అవకాశం రావడం సంతోషంగా ఉందని కోచ్ రాబ్ వాల్టర్ అన్నారు. ఆరు వన్డేలు ఆడిన జోష్ క్లార్క్‌సన్ కూడా తిరిగి జాతీయ జట్టులోకి వచ్చాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్‌లో చివరిసారిగా న్యూజిలాండ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. సిరీస్ మధ్యలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో రాండెల్, క్లార్క్‌సన్‌లను అందుబాటులోకి తీసుకున్నట్లు వాల్టర్ తెలిపారు.అయిదు వన్డేల సిరీస్‌లో భారత్ 2-0తో ఆధిక్యంలో ఉంది. మూడో వన్డే ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. శుక్రవారం మౌంట్ మాంగనుయ్‌లోని బే ఓవల్ వేదికగా నాలుగో వన్డే జరగనుంది. ఆదివారం ఇదే మైదానంలో చివరి మ్యాచ్ నిర్వహించనున్నారు.

టీమిండియాకు బిగ్ బూస్ట్.. న్యూజిలాండ్ చేరుకోనున్న రిషభ్ పంత్

టీమిండియాకు శుభవార్త. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ న్యూజిలాండ్ పర్యటనకు బయలుదేరాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సుదీర్ఘ రిహాబిలిటేషన్ అనంతరం వైద్య బృందం నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ పొందాడు. గురువారం ఉదయం న్యూజిలాండ్‌కు పయనమయ్యాడు. శుక్రవారం వెల్లింగ్టన్‌లో భారత టెస్టు జట్టుతో కలవనున్నాడు.ఇరానీ కప్‌లో రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన పంత్.. అక్టోబర్ 1 నుంచి 4 వరకు జరిగిన మ్యాచ్‌లో సైడ్ స్ట్రెయిన్ గాయానికి గురయ్యాడు. అక్టోబర్ చివరి వారంలో బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు చేరుకుని కోలుకునే ప్రక్రియను ప్రారంభించాడు. ఫిట్‌నెస్ సాధించడంలో ఆలస్యం కావడంతో న్యూజిలాండ్-ఏతో జరిగిన నాలుగు రోజుల మ్యాచ్‌ల్లోనూ ఆడలేకపోయాడు. న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌తో పాటు భారత్-ఏ జట్టులోనూ పంత్‌కు చోటు కల్పించారు. అయితే పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే ఆడే అవకాశం ఉంటుందని ముందే స్పష్టం చేశారు. ఇప్పుడు క్లియరెన్స్ రావడంతో భారత జట్టులో చేరేందుకు మార్గం సుగమమైంది. పంత్ రాకతో తుది జట్టు ఎంపికలో టీమ్ మేనేజ్‌మెంట్‌కు కొత్త తలనొప్పి ఎదురుకానుంది. భారత్-ఏ కెప్టెన్‌గా వ్యవహరించిన ధ్రువ్ జురెల్..



న్యూజిలాండ్-ఏతో నాలుగు ఇన్నిం గ్స్‌ల్లో ఓ సెంచరీ, ఓ అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. మరోవైపు సాయి సుదర్శన్ ఐదు ఇన్నింగ్స్‌ల్లో 91, 88 పరుగులతో రాణించగా, దేవదత్ పడిక్కల్ 199, 80 పరుగులతో సత్తా చాటాడు. దీంతో తుది జట్టులో ఎవరికి అవకాశం దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

మణిరత్నం కొత్త చిత్రం 'ఇంజి వెల్లం' విడుదల తేదీ ఖరారు



ప్రముఖ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతున్న నూతన చిత్రం 'ఇంజి వెల్లం' విడుదల తేదీ ఖరారైంది. విలక్షణ నటుడు విజయ్ సేతుపతి, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జనవరి 29న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. మద్రాస్ టాకీస్, లైకా ప్రొడక్షన్స్ పతాకాలపై మణిరత్నం, సుభాస్కరన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మేరకు మద్రాస్ టాకీస్ సోషల్ మీడియా వేదికగా సినిమా విడుదల తేదీని వెల్లడిస్తూ.. "ఈ తేదీని గుర్తుపెట్టుకోండి. జనవరి 29 నుంచి ప్రపంచవ్యాప్తంగా 'ఇంజి వెల్లం' సందడి షురూ" అంటూ పోస్ట్ చేసింది. లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. గత సెప్టెంబర్‌లో ఒక ప్రత్యేకమైన వాయిస్ ఓవర్ క్లిప్ ద్వారా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో 'ఇంజి' (అల్లం) ఎవరు, 'వెల్లం' (బెల్లం) ఎవరు అంటూ విజయ్ సేతుపతి, సాయి పల్లవి మధ్య సాగే సరదా సంభాషణ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. 'చెక్క చివంత వానమ్' (నవాబ్) తర్వాత మణిరత్నం దర్శకత్వంలో విజయ్ సేతుపతి నటిస్తున్న రెండో చిత్రమిది. ఈ సినిమాకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, అవిక్ ముఖోపాధ్యాయ్ సినిమాటోగ్రాఫర్‌గా, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. అగ్ర శ్రేణి నటీనటులు, దిగ్గజ సాంకేతిక నిపుణుల కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్టుపై సినీ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

నవ్విస్తూనే ఆలోచింపజేసేలా.. 'ఇడుపు కాయితం' టీజర్ చూశారా?

విలక్షణ నటుడు ప్రియదర్శి, నూతన నటి నాగదుర్గ జంటగా నటిస్తున్న చిత్రం 'ఇడుపు కాయితం'. ప్రముఖ నిర్మాణ సంస్థలు సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాస్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సరదా కుటుంబ కథా చిత్రంపై టీజర్ అంచనాలను పెంచుతోంది. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారి మాటలతో ప్రారంభమైన ఈ టీజర్, శ్రీను (ప్రియదర్శి), శ్రీలత (నాగదుర్గ) పాత్రల మధ్య ప్రేమ, పెళ్లి ప్రస్తావన, వివాహ వేడుకలు, కుటుంబ సభ్యుల మధ్య జరిగే హాస్యభరిత సన్నివేశాలతో సరదాగా సాగింది. అయితే, తెలంగాణ మాండలికంలో 'ఇడుపు కాయితం' అంటే విడాకుల పత్రం అని అర్థం. పెళ్లి బంధంతో మొదలైన కథ, విడాకుల వరకు ఎందుకు వెళ్లిందనే ఆసక్తిని రేకెత్తించేలా టీజర్‌ను తీర్చిదిద్దారు. సంతోషంగా సాగిపోతున్న వీరి జీవితంలో ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయనేది కథలో కీలక అంశంగా కనిపిస్తోంది.తెలంగాణ జానపద సంగీతం, నృత్యంతో ఎంతో ప్రాచుర్యం పొందిన నాగదుర్గ ఈ సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయం అవుతుండటం విశేషం. వంశీ రెడ్డి దొండపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సురేశ్ బొబ్బిలి అందించిన సంగీతం ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమా నుంచి విడుదలైన 'శ్రీలత', 'గడప' పాటలతో పాటు దీపావళికి రిలీజ్ చేసిన ఎనర్జిటిక్ 'బరాత్ బీట్' పాటకు కూడా మంచి స్పందన లభించింది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను డిసెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. సుకుమార్, బన్నీ వాస్ వంటి అగ్ర నిర్మాతలు అందిస్తున్న సినిమా కావడంతో 'ఇడుపు కాయితం'పై సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.



యూకే, ఐర్లాండ్‌లో 'రామాయణ' చరిత్ర.. హాలీవుడ్, జపాన్ సినిమాలను వెనక్కి నెట్టి అగ్రస్థానం

భారతీయ సినిమా సత్తాను అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద మరోసారి చాటిచెప్పింది 'రామాయణ: రైజ్ ఆఫ్ ఏ లెజెండ్'. యూకే, ఐర్లాండ్ బాక్సాఫీస్ చరిత్రలో అగ్రస్థానాన్ని దక్కించుకున్న తొలి భారతీయ చిత్రంగా రికార్డు సృష్టించింది. నవంబర్ 6 నుంచి 8 వరకు జరిగిన తొలి వారాంతంలో ఏకంగా 2.14 మిలియన్ పౌండ్ల వసూళ్లు సాధించింది. జపాన్ చిత్రం 'గాడ్జిల్లా మైనస్ జీరో'తో పాటు హాలీవుడ్ సినిమాలను వెనక్కి నెట్టి నంబర్ వన్ స్థానంలో నిలిచింది. బ్రిటిష్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ (బీఎఫ్ఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. సోనీ పిక్చర్స్ పంపిణీ చేసిన ఈ సినిమా 361 థియేటర్లలో ప్రదర్శితమైంది. ఒక్కో థియేటర్‌లో సగటున 5,951 పౌండ్ల వసూళ్లు వచ్చాయి. ప్రివ్యూ ప్రదర్శనల ద్వారా 337 ప్రాంతాల్లో 4,35,875 పౌండ్లు సమకూరాయి. ఇప్పటివరకు యూకే, ఐర్లాండ్ బాక్సాఫీస్ చార్టులో భారతీయ సినిమాలు రెండో స్థానానికే పరిమితమయ్యాయి. రాజమౌళి 'ఆర్ఆర్ఆర్', షారుక్ ఖాన్ 'పఠాన్', 'జవాన్', 'ధురంధర్: ది రివెంజ్' ఈ ఘనత సాధించాయి. తాజాగా 'రామాయణ' వాటన్నింటినీ అధిగమించింది.ఈ చిత్రం దెబ్బకు గత వారం అగ్రస్థానంలో ఉన్న డిస్నీ సినిమా 'వైల్డ్ హార్స్ నైన్' రెండో స్థానానికి పడిపోయింది. అది తొలి వారాంతంలో 1.47 మిలియన్ పౌండ్లు వసూలు చేసింది. జపాన్ చిత్రం 'గాడ్జిల్లా మైనస్ జీరో' 1.39 మిలియన్ పౌండ్లతో మూడో స్థానంలో నిలిచింది.నితీశ్ తివారీ దర్శకత్వంలో నమిత్ మల్హోత్రా, యశ్ నిర్మించిన 'రామాయణ' అంతర్జాతీయ విడుదలను దశలవారీగా కొనసాగిస్తోంది. నేడు హాంకాంగ్, మెక్సికో, మధ్య ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో విడుదల కానుంది. నవంబర్ 19న బ్రెజిల్, ఇటలీ, ఉక్రెయిన్, హంగేరీలో ప్రేక్షకుల ముందుకు రానుంది. నవంబర్ 20న పోలండ్‌లో, నవంబర్ 26న అర్జెంటీనా, కొలంబియా, ఈక్వెడార్, పెరూ సహా లాటిన్ అమెరికాలోని మరికొన్ని దేశాల్లో విడుదల చేయనున్నారు.



గత జన్మలో నేను రాజుని.. నా భార్య మంత్రిని ప్రేమించింది

సంజయ్ దత్ చెప్పిన పూర్వజన్మ వృత్తాంతం



బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్ జీవితం ఎన్నో నాటకీయ మలుపులు, వివాదాలు, సవాళ్లతో కూడుకున్నదన్న సంగతి తెలిసిందే. అయితే తన జీవితంలో ఎదురైన కష్టాలు, సంఘటనల వెనుక గత జన్మ కర్మల ప్రభావం ఉందంటూ ఆయన గతంలో చేసిన వ్యాఖ్యలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. ప్రముఖ దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన 'కాఫీ విత్ కరణ్' సీజన్ 5 టాక్ షోలో నటి సుస్మితా సేన్‌తో కలిసి పాల్గొన్నప్పుడు సంజయ్ దత్ తన పూర్వజన్మకు సంబంధించిన ఒక విచిత్రమైన అనుభవాన్ని పంచుకున్నారు.తన స్నేహితుడి సూచన మేరకు గతంలో ఓ చిన్న గ్రామానికి వెళ్లిన విషయాన్ని సంజయ్ దత్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అక్కడ వేలిముద్ర ఆధారంగా తాళపత్రాలను పరిశీలించి (నాడీ జ్యోతిష్యం తరహాలో), అక్కడి పండితుడు తన పూర్వజన్మ గురించి పూసగుచ్చినట్లు వివరించారని తెలిపారు.ఆ అనుభవాన్ని వివరిస్తూ.. "ఆ గ్రామంలో వేలిముద్ర ఇస్తే, దానికి సంబంధించిన తాళపత్రాన్ని వెతికితీశారు. ఆ పత్రాల ప్రకారం నేను గత జన్మలో అశోక సామ్రాజ్య కాలంలో ఒక రాజుగా ఉండేవాడినని చెప్పారు. నా భార్య నా మంత్రిని ప్రేమించింది. నన్ను యుద్ధంలో చంపించాలనే కుట్రతో నన్ను రణరంగానికి పంపించింది. కానీ నేను ఆ యుద్ధంలో ఎంతోమంది శత్రువులను హతమార్చి ప్రాణాలతో తిరిగి వచ్చాను. తీరా రాజ్యానికి వచ్చాక వారిద్దరి మోసాన్ని తెలుసుకుని, భార్యతో పాటు ఆ మంత్రినీ సంహరించాను. నేను పరమ శివభక్తుడిని కావడంతో, ఆ తర్వాత తీవ్ర పశ్చాత్తాపంతో విరక్తి చెంది అడవిలోకి వెళ్లిపోయాను. అక్కడ ఏమీ తిన కుండా ఆకలితో అలమటించి ప్రాణాలు విడిచాను" అని సంజయ్ దత్ పేర్కొన్నారు. గత జన్మలో చేసిన కర్మల ఫలితమే ఈ జన్మలో తన జీవితాన్ని నిర్దేశించిందని సంజయ్ దత్ బలంగా నమ్ముతున్నారు. "గత జన్మలో శివభక్తి, పుణ్యం వల్లనే ఈ జన్మలో మంచి కుటుంబంలో జన్మించాను. మంచి జీవనశైలి, గొప్ప సినీ కెరీర్ దక్కాయి. కానీ అదే సమయంలో ఆ జన్మలో నేను చేసిన ఎన్నో హత్యల పాపానికి ఈ జన్మలో మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అందుకే నా జీవితంలో ఇన్ని ఆటంకాలు, కష్టాలు ఎదురయ్యాయి" అని ఆయన చెప్పుకొచ్చారు. 1981లో 'రాకీ' చిత్రంతో వెండితెరకు పరిచయమైన సంజయ్ దత్, ఆ తర్వాత 'ఖల్ నాయక్' (1993), 'వాస్తవ్' (1999), 'మున్నాభాయ్ ఎంబీబీఎస్' (2003), 'లగే రహో మున్నాభాయ్' (2006) వంటి విజయవంతమైన చిత్రాలతో భారతీయ చిత్రసీమలో అగ్ర నటుడిగా గుర్తింపు పొందారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com